

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 216 | కర్నూలు | గురువారం సెప్టెంబర్ 04 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

స్థానిక సంస్థల బలోపేతానికిచర్యలు

ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన

5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు

అమరావతి,సెప్టెంబర్3(శ్రీచక్ర): :స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు- సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ పక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ పక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు-, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు-, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు-కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థ వంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లో నూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలని అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశిరచారు. గ్రామాల్లో పొల్యూ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పొల్యూ




పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.

ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు- ఉంటు-ందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లు-గా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది. జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు- ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లు-గా ఉంది.

## రాజధానిలో ఉద్యోగుల నివాసాలు

పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి,సెప్టెంబర్3(శ్రీచక్ర): : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం నేలపాడులో నిర్మాణంలో ఉన్న నాలుగవ తరగతి, గెజిటెడ్ అధికారుల గృహసముదాయాల నిర్మాణ పురోగతిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ బుధవారం పరిశీలించారు. ఇనుప నిచ్చెన మీదుగా బిల్డింగ్ పైకి చేరుకొని స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇంజినీర్లతో పనుల పురోగతి గురించి మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణంలో 13 వేల మంది కార్మికులు ప్రస్తుతం పని చేస్తున్నారని, మరికొంత మంది వచ్చే అవకాశం ఉందని అన్నారు. అధికారుల కోసం ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, 720 ఫ్లాట్లు- సిద్ధమవుతున్నాయని చెప్పారు. కొన్ని ఫ్లాట్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని,మరికొన్ని నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నవంబర్ చివరకు నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అన్ని నిర్మాణాలు పూర్తయిన తర్వాతే అధికారులకు భవనాలు అందచేస్తామన్నారు. రాజధానిపై కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, అమరావతి గ్రాఫిక్స్ అంటే ప్రజలు క్షమించరని అన్నారు. అమరావతి చాలా సేఫ్ సిటీ-.. అనుమానం లేదన్నారు. అబద్ధాలు చెప్పేవారు రాజధానికి వచ్చి నిర్మాణాల పురోగతిని చూడాలన్నారు. ఎవరెన్ని చెప్పినా చెప్పిన మాట ప్రకారం మూడేళ్ళలో రాజధానిని నిర్మిస్తామన్నారు.

# యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి


సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదు

కూటమి ప్రభుత్వంపై బొత్స విసుర్లు

కాకినాడ,సెప్టెంబర్3(శ్రీచక్ర):: ఊగిపోయి మాట్లాడావు కదా.. ఇప్పుడు ఏమైంది నీ పౌరుషం పవన్ అని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు. కాకినాడలో బొత్స మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు- పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు. 9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ- సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఉగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ-? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు- అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు- అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.



## కొనసాగుతున్న 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం.. కాసేపట్లో కీలక నిర్ణయాలు..



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఢిల్లీలో జీఎస్‌టీ కౌన్సిల్ 56వ సమావేశం జరుగుతోంది. దాదాపు అన్ని రాష్ట్రాల మంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ భేటీలో కేంద్రం ప్రతిపాదించిన జీఎస్‌టీ సంస్కరణలపై వీరు చర్చించనున్నారు. దీనిలో భాగంగా ప్రస్తుతం ఉన్న 12 శాతం, 28 శాతం పన్ను శ్లాబ్‌లను తొలగించి.. 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులు మాత్రమే పన్ను రేట్లుగా ఉంచే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. కొంత ప్రత్యేకమైన వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను వసూలు చేయాలనే ఆలోచనలో కౌన్సిల్ ఉన్నట్లు సమాచారం. ఇకపై రెండు శ్లాబులు..ప్రస్తుతం 5, 12, 18, 28 శాతాలుగా ఉన్న ఊూ వ్యవస్థను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కేవలం రెండు ప్రధాన శ్లాబ్‌లుగా అంటే 5 శాతం, 18 శాతం వైపు మారాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకునే ఈ నిర్ణయం వల్ల పలు వస్తువులపై పన్ను తగ్గే అవకాశం ఉంది.అత్యవసర వస్తువుల ధరపై..వస్తువులను రెండు భాగులుగా ఒకటి మెరిట్ అంటే అత్యవసర వస్తువులు, మరోటి స్టాండర్డ్ అంటే సాధారణ వస్తువులుగా విభజించారు. అయితే వీటిపై ఉన్న పన్నును తగ్గించి సామాన్యులపై భారం తగ్గించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అయితే ఇందులో అత్యవసరమైన వస్తువులపై పన్నును 5 శాతం వరకే పరిమితం చేయనున్నట్లు తెలుస్తోంది.ఈ వస్తువుల ధర పెరిగే అవకాశం..కేంద్రం తీసుకునే నూతన ట్యాక్స్ విధానంతో కొన్ని వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి రూ.1కోటి విరాళం ప్రకటించిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్





అమరావతి, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర): అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి టిజివి సంస్థల తరుపున రూ.1కోటి రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రకటించారు. అమరావతిలోని తూళ్లూరు.. పెదపరిమి ప్రాంతంలో ఏపీ ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతో పాటు ఆడిటోరియం, స్మృతివనం ఏర్పాటుచేయనున్నాయి. ఇందుకోసం కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాల భూమిని కేటాయించింది. వీటి శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టి.జి భరత్ నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాస రావు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమానికి ఫస్ట్ డొనేషన్‌గా మా టీజీవీ సంస్థల తరపున 1 కోటి రూపాయలు ప్రకటించాను. దీంతో పాటు నా తరుపున మరింత సపోర్టు చేసేందుకు కృషి చేస్తాను. గత ఎన్నికల్లో రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరూ 95 శాతం మంది కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అండగా నిలబడ్డారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో కూడా ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో ఆర్యవైశ్యుడినైన నాకు మంత్రి పదవి ఇచ్చి వైశ్యులపై ఎంత గౌరవం ఉందో సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేశారు. మనకి గుర్తింపు ఇచ్చిన పార్టీకి ఎప్పుడూ అండగా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.

# ఓటేస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ అన్నారు

యూరియా బస్తా కూడా ఇవ్వలేక పోతున్నారు

రెండేళ్లుగా రైతులకు వరుస ఎరువుల కష్టాలు

ఉల్లి ధరలు పతనమైనా పట్టించుకోవడం లేదు

మార్కెట్ స్థిరీకరణ డబ్బులు ఏం చేశారు

ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు

అమరావతి,సెప్టెంబర్3(శ్రీచక్ర): చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుప్తారా అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ



పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? అన్నారు. ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం' అంటూ వైఎస్ జగన్ నిలదీశారు.

# సంపాదకీయం

## అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం !

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవలం ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించేమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉ ండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడారు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చారు. తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరాన్ని అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉ ద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలువారు నెరవేరు స్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుం బసభ్యు లవల్లదెబ్బతింట ున్నదనిగట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా,జాగ్రత్తగాలేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించ పోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు... ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు.

# కర్నూలు పోలీసులు ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**
**ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలి**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర): ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలు వాటికి అనుబంధంగా ఉన్న గోదాములను జిల్లా పోలీసు అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. కోడుమూరు మండలం , బైన్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ చిన్న వీరన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడుమూరు పోలీసులు స్థానిక శ్రీలక్ష్మి ఫర్టి లైజర్ షాపును తనిఖీ చేసి ఎరువుల సంచులను, బిల్లు బుక్ లను పరిశీలించారు. ఎరువుల ధరలు ఎమ్మార్పీ ధర కంటే అధిక రేట్లకు విక్రయిస్తున్నారని కోడుమూరుకు చెందిన శ్రీ లక్ష్మి ఫర్టి లైజర్ షాపు యజమాని పట్నం క్రిష్ణమూర్తి పై కోడుమూరు ఎస్సై ఎర్రిస్వామి చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరగడంతో కొంతమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయవచ్చన్న అనుమానంతో , ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో ఎరువులు, పురుగుమందుల కొనుగోలు, విక్రయాల వివరాలు, లైసెన్స్ సంబంధించిన పత్రాలు, బిల్లులు మరియు స్టాక్ రిజిస్టర్లను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. అవసరమైనంత స్టాక్ ఉన్నప్పటికీ రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా గోదాముల్లో నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టించినా లేదా అధిక ధరలకు విక్రయించినా సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫర్టిలైజర్స్ వ్యాపారులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించరాదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలన్నారు. స్టాక్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ రిజిస్టర్ ప్రకారమే గోదాములు/దుకాణాల్లో ఎరువులు ఉండాలన్నారు. స్టాక్ వివరాలను రైతులకు అర్థమయ్యే రీతిలో నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# నేడు కర్నూలు గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

**కర్నూలులో 1200 వినాయక విగ్రహాల నిమజ్జనం**
**2వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత**
**విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి**





కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర): కర్నూలులో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఈ సంధర్బంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయ పేరడ్ మైదానంలో బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. నేడు కర్నూలులో 1200 గణేష్ విగ్రహాలు నిమజ్జనం జరుగుతుందన్నారు.2 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 10 డ్రోన్ కెమెరాలు, 2 వేల సిసి కెమెరాల నిఘా ఉంచామన్నారు. రూఫ్ టాప్, పికెట్స్, స్ట్రైకింగ్ ఫోర్సు రిజర్వు, ఎపిఎస్పీ ఫోర్సు, పుషింగ్ , లిఫ్టింగ్ , స్పెషల్ పార్టీ పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. మిలాద్ ఉన్ బీ పండగ సంధర్బంగా సెప్టంబర్ 5 వతేది కూడా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గణేష్ పండుగ నేపథ్యంలో శాంతియుత సమావేశాలు నిర్వహించామన్నారు. జిల్లా ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ లో హైదరాబాద్ గణేష్ నిమజ్జనం తర్వాత ఏపీలో కర్నూల్ గణేష్ నిమజ్జనం కు అంత ప్రాధాన్యత ఉందన్నారు. నిమజ్జన ఉత్సవం సంప్రదాయ రీతిలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అందరూ భాధ్యతతో పని చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే వెంటనేపై అధికారులకు తెలియజేయాలన్నారు. నిమజ్జనం ఊరేగింపు వాహనాలలో చిన్నపిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.శోభా యాత్ర జరిగే రహదారులు, కూడళ్ళు, నిమజ్జనం వేళ ఎలాంటి ఘటనలు లేకుండా నిఘా ఉంచాలన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించ కూడదన్నారు. నిమజ్జన ఘాట్ దగ్గర విధులు నిర్వహించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం పూర్తిగా ముగిసే వరకు విధులు కేటాయించిన స్థానాల్లోనే ఉండాలన్నారు.పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా భాధ్యతగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు , ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యహరించాలన్నారు. బందోబస్తు విధులలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 11 మంది డిఎస్పీలు, 71 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 143 మంది ఎస్సైలు, 358 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ , 628 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 55 ఎఆర్ సెక్షన్లు, 29 మంది మహిళా పోలీసులు, 66 స్పెషల్ పార్టీ పోలీసులు, 1 ప్లటూన్ ఎస్ డి ఆర్ ఎఫ్, 5 ప్లటూన్ ల ఏపీఎస్పీ బృందాలు, 405 మంది హోంగార్డులను మొత్తం 2 వేల మంది పోలీసులను మోహరింపజేశామన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ డిఎస్పీలు సిఐలు, ఆర్ ఐలు , ఎస్సైలు , ఆర్ ఎస్సైలు, సివిల్, ఎఆర్, ఎపిఎస్పీ, స్పెషల్ పార్టీ , హోంగార్డ్సు, కర్నూలు జిల్లా తో పాటు నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల వారు ఉన్నారు.

# కృష్ణవేణి కుటుంబాన్ని దత్తత తీసుకున్న జనసేన యువనేత నాగేంద్ర

**పవన్ కళ్యాణ్ పుట్టినరోజే ఈ నిర్ణయం**
**సీఎం పి ఫోర్ కార్యక్రమానికి మద్దతుగా నిర్ణయం**
**కాజులూరులో పలువురు అభినందనలు.**



కాజులూరు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర)బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర మండల కేంద్రమైన కాజులూరులో ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని హౌరా అనిపించుకున్నాడు. దీంతో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వారితోపాటు నాగేంద్రని పలువురు జనశ్రేణులు కాజులూరు గ్రామ ప్రజలు చేయ్యెత్తి మరీ మొక్కి అభినందనలు తెలియజేశారు.మనమంతా శ్రీమంతుడు పేరు వినే ఉంటామ్ శ్రీమంతుడు అంటే సినిమాల్లో మహేష్ బాబునే చూసి ఉంటారు. కానీ అసలైన శ్రీమంతుడు నిన్న మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో డిప్యూటీ సీఎం. కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా. డా.దేగల.నాగేంద్ర (ఎన్నారై)పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాజులూరు గ్రామంలో నివసిస్తున్న అన్యం గంగరాజు అనే వ్యక్తి (కేన్సర్ వ్యాధితో)ఆరోగ్యం క్షీణించడంతో చనిపోవడంతో కుటుంబానికి పెద్దదిక్కుని కోల్పోయిన ఆ కుటుంబం ఆసరా లేకుండా పోయింది. మృతుడు గంగరాజుకి అమ్మాయి ఉంది ఆమే పేరు అన్యం కృష్ణవేణి తండ్రి చనిపోవడంతో ఈమె కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని నాగేంద్ర దృష్టికి స్థానిక అభిమానుల ద్వారా తెలుసుకున్న నాగేంద్ర వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు . దీంతో వందలాదిమంది హాజరైన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో నాగేంద్రకు ఒక్కసారిగా అక్కడున్న ప్రజలు జేజేలు కొడుతూ చేతులెత్తి ముక్కు మరి అభినందించారు. అలాగే భవిష్యత్తులో అన్యం గంగరాజు వాళ్ల కుటుంబానికి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా నేను విన్నాను, నేనుఉన్నాను, నేను చూసుకుంటాను. అని అన్యం కృష్ణవేణి వారి కుటుంబాన్ని దత్తత తీసుకోవడం జరిగింది. దీంతో అన్యం గంగరాజు వాళ్ళ కుటుంబ సభ్యులు. ఎంతో సంతోషించారు.నిజమైన శ్రీమంతుడంటే ఈ దేగల నాగేంద్రే అని (రంగామిత్రమండలి )సభ్యులు మరియు గ్రా ప్రజలు ఈసందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్న జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమాని మద్దతుగా తాను ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని నాగేంద్ర పేర్కొన్నారు.

# గాంధీనగర్ వినాయకున్ని దర్శించుకున్న టీజీ వెంకటేష్



కర్నూలు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర): నగరంలోని గాంధీ నగర్ లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ బుధవారం దర్శించుకున్నారు. శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వినాయకుని ప్రత్యేక పూజలతో పాటు పిల్లలకు పోటీలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు శ్రీధర్ బాబు ,మల్లయ్య, ఆర్వేటి ప్రవీణ్ ,రాఘవేంద్ర, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతోప్రజలందరూ సుఖ సంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు .కర్నూల్ నగరంలో 9 రోజులపాటు వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు .కుల మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవడం ద్వారా కర్నూల్ నగర ప్రజలు మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తున్నారని తెలిపారు.


## సర్పంచులకు రూ.1121 కోట్లు విడుదల చేసిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు

**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి**



అమరావతి, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర): రూ.1121 కోట్ల గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్లకు నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్రప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మా సర్పంచ్ల సంఘం, మా పంచాయతీ రాజ్ చాంబర్ల విజ్ఞప్తి మేరకు 15 ఆర్థిక సంఘం నిధులు రూ . 1121 కోట్ల రూపాయలు సర్పంచులకు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు కానుకగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీలకు రూ . 1121 కోట్ల రూపాయలు మంగళవారం రాత్రి విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజల తరఫున రాష్ట్రంలోని సర్పంచుల, ఎంపీటీసీల మరియు జడ్పిటిసిల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## సామూహిక ఎలుకల నివారణతో నష్టాన్ని నివారించండి :వ్యవసాయ అధికారి అశోక్



కాజులూరు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర)వరి చేలల్లో పంట నష్టాన్ని కలుగజేస్తున్న ఎలుకల నివారణకు రైతులందరూ సామూహికంగా నివారణ చేపడితే పంట నష్ట బారి నుండి బయటపడవచ్చునని కాజులూరు మండలం వ్యవసాయ అధికారి విత్తనాల అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కాజులూరు మండల పరిధిలో గల 20 రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ మాట్లాడుతూ కాజులూరు మండలానికి 83 కేజీల బ్రోమోడయోలోన్ ఎలుకల మందు ప్రభుత్వం కేటాయించిందని ఆమందును మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులందరూ సామూహికంగా ఎలకల నివారణ చేపడితేనే సమర్థవంతంగా ఎలుకల నివారణ జరుగుతుందని తద్వారా రైతులు ఎలుకల వల్ల కలిగే నష్టాన్ని నివారించ వచ్చునని తెలియజేశారు.అలాగే ఆయా చోట్ల రైతులకు ముందు వాడకంపై అవగాహన కల్పించామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రోమోడయోలోన్ మందును ఉపయోగించి ఎలుకల ఎరను తయారు చేసుకునే విధానాన్ని రైతులకు చేసి చూపించారు. కార్యక్రమంలో ఎక్కువ మంది రైతులు పాల్గొని ఎలుకల మందును తీసుకోవడం జరిగిందని అశోక్ తెలిపారు

# ఈ నెల 9 వ తేదీన మాజీ సీఎం జగన్ నంద్యాల జిల్లా పర్యటన

**రైతుల పాలిట శాపంగా మారిన టీడీపీ ప్రభుత్వం**

**నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**



కర్నూలు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర): వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి. వైసిపి పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల తో 9వ తేదీన నంద్యాల జిల్లా లోని ఆత్మకూరు, నంద్యాల, డోన్,బనగానపల్లె,నందికొట్కూరు,ఆళ్లగడ్డ ఆయా నియోజకవర్గాల్లోని రెవెన్యూ అధికారులకు రైతులకు జరుగుతున్న అన్యాయంపై వినతి పత్రం అందజేయడం జరుగుతుంది అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యం రైతుల పాలిట శాపంలా మారింది. పంటలకు కావలసినటువంటి యూరియాను సరపర చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందింది..వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని రైతులకు అందించలేకపోవడం, గిట్టుబాటు ధర కల్పించలేకపోవడం లో ప్రభుత్వం విఫలం అయ్యింది అని అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం రైతులకు యూరియా దొరగకుండా చేస్తుంది. వైసీపీ ప్రభుత్వం లో రైతులకు గీటు బాటు ధర లేకపోయినా రైతు భరోసా కేంద్రం ద్వారా వైసిపి ప్రభుత్వం మే కొనుగోలు చేసేది..కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుంచి పొగాకు , మామిడి , మిర్చి , టమోటా , ఇప్పుడు ఉల్లి రైతులకు గీటు బాటు ధర లేకుండా పోయింది.. ఈ ప్రభుత్వం లో రైతులు పండిన పంటను అమ్ముకోవాలంటే గీటు బాటు ధర ఉండదు మార్కెట్లో దళారులు మాత్రం అమ్ముకోవాలంటే ధర ఉంటుంది. రైతులను పట్టించుకోని ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే. యూరియా కోసం రైతులు ఇవాళ తల్లాడలేకపోతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కనబడడం లేదా వైసీపీ ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఇన్పుట్ సబ్సిడీలు ఇస్తూ ఇన్సూరెన్స్ లు ఇవ్వడం జరిగింది..రైతులకు చెప్పిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని అందజేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. చంద్రబాబు నాయుడు గారు రైతులకు కేంద్రం ఇచ్చే డబ్బులు కలుపుకొని 26,000 ఇస్తామని చెప్పి ఇవాళ రైతులను మోసం చేశాడు..జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆరు వీకేలు పెట్టి రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి ఎరువుని అందించేవారు..జగన్ మోహన్ రెడ్డి గారు ఇచ్చిన సంక్షేమ పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు అందజేస్తామని చెప్పి ఇవాళ ప్రజలను టిడిపి ప్రభుత్వం మోసం చేశారు.రైతులందరూ కలిసి వచ్చి పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, అనుబంధం విభాగాల రాష్ట్ర,జిల్లా మరియు నియోజకవర్గ అధ్యక్షులు,పాణ్యం నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగి విజయాలు కలగాలి

**ఎక్సైజ్ సిఐ చంద్రహాస్, రాజేంద్రప్రసాద్**





కర్నూలు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర): కర్నూలు కలెక్టరేట్‌లోని సమాచార శాఖ ప్రాంగణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శేషనాగ గణపతిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్లు చంద్రహాస్, రాజేంద్రప్రసాద్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వి ఈ సందర్భంగా పాత్రికేయులను ఉద్దేశించి మాట్లాడుతూ, “పాత్రికేయులు వార్తా సేకరణతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనడం ప్రశంసనీయం అన్నారు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శేషనాగ గణపతి ఉత్సవం ఐకమత్యం, సానుభూతి, మరియు సేవాభావాన్ని ప్రతిబింబిస్తుంది. గణనాథుడి ఆశీస్సులతో మీ కుటుంబాలకు సుఖశాంతులు కలగాలి, విఘ్నాలు తొలగి విజయాలు కలగాలని కోరుకుంటున్నాను అని తెలియచేశారు. అలాగే, సమాజంలో అవగాహన పెంపొందించడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని, ప్రజలకు సత్యసమాచారం అందించడంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించే ప్రయత్నం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, మంజునాథ్ రామకృష్ణ శ్రీనివాసులు విద్యాసాగర్ శ్రీనాథ్ విజయ్ ప్రసాద్ రాఘవేంద్ర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నగరం స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలవాలి

**పారిశుధ్య సిబ్బంది పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు**

**ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై అలసత్వం వద్దు**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





కర్నూలు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని రాష్ట్రంలోనే స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలబెట్టేలా పారిశుధ్య విభాగ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం ఆయన స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు స్మార్టన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నివారణ, చెత్త సేకరణ వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత చైతన్య కార్యక్రమాలు చేపట్టడంపై చర్చించారు .ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణలో అలసత్వం సహించబోమని, ఎవరి విధుల్లోనైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి డివిజన్ పరిశుభ్రతపై శానిటేషన్ ఇంస్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లలో ఆలస్యం చేయకూడదని, ప్రతి రూపాయి ఆదాయం నగరాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎవరైనా కార్పొరేషన్కు నష్టం వాటిల్లే పనులు చేస్తే, వారి వేతనం నుండి ప్రజాధనం వసూలు చేస్తామన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించి, కర్నూలు నగరాన్ని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలబెట్టడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, వస్తే 24 గంటల్లో పరిష్కరించాలని సూచించారు. సిబ్బంది ఇచ్చే సూచనలు, సమస్యలను పరిగణలోకి తీసుకుని పరిష్కరిస్తామని, అయితే ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సిఎంఎం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం సజావుగా సాగేలా గట్టి చర్యలు తీసుకోవాలి:జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్...

**నిమజ్జన ఊరేగింపు మార్గాలు,గణేష్ నిమజ్జన వినాయక ఘాట్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలి**

**విపరీతమైన హోరెత్తించే డిజేలకు నిమజ్జన ఊరేగింపుకు అనుమతి లేదు..**

**పరిమితి సౌండ్ మాత్రమే ఉండాలి**

**పోలీసులు కేటాయించిన నిమజ్జన రూట్ లోనే ఊరేగింపు వాహనాలు వెళ్ళాలి**





కర్నూలు:సెప్టెంబర్ 04(శ్రీచక్ర) వినాయక ఉత్సవాల్లో ఆఖరు ఘట్టమైన గణేష్ నిమజ్జనం జిల్లా కేంద్రంలో సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు తెలిపారు.భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు.కెసి కెనాల్,వినాయక్ ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.గణేష్ నిమజ్జనం సంధర్భంగా వినాయక విగ్రహాలు బయలుదేరే మొదటి రాంబోట్ల దేవాలయం,బాదం మాస్క్,కింగ్ మార్కెట్,కొండారెడ్డి బురుజు,అంబేద్కర్ సర్కిల్,రాజ్ విహార్ మీదుగా వెళ్లే వినాయక విగ్రహాల ఊరేగింపు ప్రాంతాలను పరిశీలించారు .ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.వీపరీతమైన హోరెత్తించే సౌండ్ తో ఉండే డిజేలకు నిమజ్జనానికి అనుమతి ఉండదన్నారు.పరిమితి సౌండ్ మాత్రమే ఉండాలన్నారు.కర్నూలు పట్టణం నుండి నిమజ్జనానికి వచ్చే వినాయక విగ్రహా వాహన డిజేలను రాజ్ విహార్ మీదుగా గవర్నమెంట్ హాస్పిటల్ - ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్ వరకు మాత్రమే డిజేలకు అనుమతి ఉంటుందనీ, నిమజ్జన ఘాట్ వరకు లేదన్నారు.నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి వచ్చే వినాయక విగ్రహా వాహన డిజేలను గాయత్రి ఎస్టేట్ క్లాక్ టవర్ వరకు మాత్రమే డిజేలకు అనుమతి ఉంటుందనీ,నిమజ్జన ఘాట్ వరకు అనుమతి లేదన్నారు.అర్ధరాత్రి 12 దాటిన తర్వాత ఎలాంటి డిజేలకు అనుమతి లేదన్నారు.పోలీసు శాఖ తోపాటు,మునిసిపాలిటి,రెవెన్యూ,ఇరిగేషన్, ఎక్సైజ్,విద్యుత్, అగ్నిమాపక శాఖలతో సమన్వయంతో అందరూ పని చేస్తున్నామన్నారు.బ్యారీకేడింగ్,క్రేన్లు,గజ ఈతగాళ్లను, లైటింగ్ ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేశామన్నారు.ఎవరూ కూడా పోలీసుల నిబంధనలు ఉల్లంఘించరా దన్నారు.పోలీసులు కేటాయించిన నిమజ్జన రూట్ లోనే ఊరేగింపు వాహనాలు వెళ్ళాలన్నారు.వినాయక నిమజ్జనం ఊరేగింపు సమయంలో వర్షం ఎక్కువగా పడి ఇబ్బందులు ఎర్పడితే వినాయక్ ఘాట్ కు రాకుండా మీ ఏరియాలలో పోలీసు,రెవిన్యూ శాఖలు ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాలలో వెళ్ళి విగ్రహాలను నిమజ్జనం చేయవచ్చన్నారు.నిమజ్జనం సంధర్బంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు వాహనచోదకులు,ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహాకరించాలి.గణేష్ నిమజ్జనం సంధర్భంగా సెప్టెంబర్ 4 వ తేది గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.అత్యవసర ( 108,ఫైర్,అంబులెన్సులు,పోలీసు వాహనాలు) సేవల కోసం పోలీసు వారితో అనుమతి పొందిన వాహనాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తారు. 1) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్,గవర్నమెంట్ హాస్పిటల్,వినాయక్ ఘాట్,గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహానాలకు అనుమతి ఉండదు.వాహనాల రాక,పోకల నిషేధం ఉంటుంది. 2) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలను బళ్ళారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్,గుత్తి పెట్రోల్ బంక్,బిర్లా జంక్షన్,మద్దూర్ నగర్ సర్కిల్,సి.క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహనాల రాక,పోకలు ఉంటాయి. 3)ఆత్మకూరు,నంద్యాల,నందికోట్కూరు,నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు సి.క్యాంపు,బిర్లాగేట్,గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్,బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకుంటాయి. 4) హైదరాబాద్,గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి,సంతోష్ నగర్,బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంటాయి. 5) అనంతపురం,డోన్ నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు,బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటాయి.నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్ ఽ కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి.జిల్లా ప్రజలు,మతపెద్దలు, రాజకీయ పార్టీలు,యువత,మిడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.జిల్లా ఎస్పీతో పాటు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్,సిఐలు తేజోమూర్తి,కేశవరెడ్డి,నాగరాజా రావు, మన్సురుద్దీన్,శేషయ్య,పార్థసారథి పాల్గొన్నారు.

# యాస్పిరేషనల్ బ్లాక్స్ గా ఎంపికైన మండలాలను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి..: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా..






కర్నూలు, 04.(శ్రీచక్ర) జిల్లాలో యాస్పిరేషనల్ బ్లాక్స్ గా ఎంపికైన మండలాలను మరింత అభివృద్ధి చేసేందుకు వీలుగా కొత్త ఆలోచనలతో ప్రతిపాదనలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం యాస్పిరేషనల్ బ్లాక్స్ అభివృద్ధి అంశంపై ఢిల్లీ నుండి నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం జిల్లా కలెక్టరా లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని హోళగుంద, మద్దికెర,చిప్పగిరి ( యాస్పిరేషనల్ బ్లాక్స్ ) మండలాలలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులను చేపట్టి అవార్డులను సాధించడం జరిగిందన్నారు.ఈ మండలాలను మరింత అభివృద్ధి చెందేందుకు వీలుగా కొత్తగా ఆలోచించి ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యాభివృద్ధి,పోషక స్థాయి పెంచే విధంగా,జీవనోపాధులు పెంపొందించే దిశగా,ఆరోగ్య స్థాయిలు మరింత మెరుగుపరిచే విధంగా,వ్యవసాయాభివృద్ధి దిశగా,ఇతరత్రా సౌకర్యాల ఏర్పాటు దిశగా ఆయా శాఖల అధికారులు సృజనాత్మక ఆలోచనలతో సమగ్రమైన ప్రతిపాదనలను రెండు రోజుల్లోపు పంపాలని, వాటిని అమలుచేయడం కోసం నిధులు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పి సీఈవో నాసర రెడ్డి,హౌసింగ్ పీడీ చిరంజీవి,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ లు మనోహర్,నాగేశ్వరరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్,డిఆర్ డిఏ పిడి రమణారెడ్డి ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు భారతీయ సంస్కృతీ సాంప్రదయాలకు ప్రతీక : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి



కర్నూలు, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర): భారతీయ సంస్కృతీ సాంప్రదాయలకు గణేష్ ఉత్సవాలు ప్రతీక అని, భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా హిందువులు వినాయక చవితి పండుగ, విశేషపూజల అనంతరం గణేష్ నిమజ్జనం ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని చిన్న అమ్మవారి శాల ఎదురుగా ఉన్న మెంజిన్ బజార్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ ఉత్సవ విగ్రహంకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మెంజిన్ బజార్ గణేష్ యూత్ సభ్యులు లగిశెట్టి విశ్వనాథం, కిషోర్, ఆనంద్, మంజు, సతీష్, పవన్ లు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఘన స్వాగతం పలికి పురోహితులచే ఉత్సవ గణనాథునికి విశేషపూజలు చేయించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు భవిష్యత్ తరాల కోసం నేటి యువత కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలి

## నవయుగ కంపెనీ పాతిన దిమ్మలను పగులగొట్టిన ఆదివాసులు.,

అరకులోయ ,అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం బస్కీ పంచాయితీ 12 గ్రామాల పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నవయుగ సంస్థ నిర్మించిన సిమెంటు దిమ్మలను ఆదివాసీ సంప్రదాయ ఆయుధాలతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసులు పగులగొట్టి తొలగించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు జీఓ నెంబర్- 51 రద్దుచేసి అరకులోయ మాడగడ బలి పండుగకు రావాలని డిమాండ్ చేశారు. అరకులోయ మండల వైస్ ఎంపీపీ కిల్లో రామన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ బస్కీ పంచాయితీ సర్పంచ్ పాడి రమేష్ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు రామారావు మాజీ ఎంపీటీసీ దశరథ్ మాట్లాడుతూ చిట్టంవలస హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో నిర్మించ తలపెట్టిన జల విద్యుత్ ప్రాజెక్టులో బస్కీ పంచాయితీ దేవరాపల్లి, బొడగూడ, ఇరుకుగుడ, గిర్లిగూడ, బంవుసుగుడ, గొందిగూడ, బస్కీ, జకారవలస, ఆదివాసులు వందల ఎకరాల జిరాతి సాగుభూములు వేల ఎకరాల అటవీ భూములు వందల ఎకరాల కాఫీ, మిరియాల తోటలు జలసమాధి అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా జిఓ నెంబర్- 51 విడుదల చేసి నవయుగ, అదానీ గ్రూప్ కంపెనీకి ఐదవ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసుల హక్కులు చట్టాలు ఉల్లంఘించి అడవులు, భూములు కట్టబెట్టిందని అరకులోయ మండలం మాడగడ బలి పండుగకు వస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దుచేయించి అరకులోయ పర్యటనకు రావాలని ఆదివాసీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మిస్తే అభివృద్ధి జరగదని రోడ్లు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస్కి పంచాయితీ మాజీ సర్పంచ్ కామరాజు, మాజీ ఎంపీటీసీ నూకరాజు, వార్డు సభ్యులు కొండలరావు, పెసా బుజ్జిబాబు, రవి, సింహాద్రి, కోదోమ్, గాసి, చందర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.


## ఈ నెల 7 న శ్రీశైలం గుడి మూసివేత,

### 8న తిరిగి స్వామి దర్శనం ప్రారంభం

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ద్వారాలను ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 1.00 గంట నుంచి ఎనిమిదో తేదీ ఉదయం 5 గంటల వరకు మూసివేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా 7 వ తేది న స్వామి స్పర్శ దర్శనం పూర్తిగా నిలుపుదల చేసినట్టు ఆయన తెలిపారు. ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలు, పరోక్ష సేవలు, ఆదిదంపతుల కళ్యాణోత్సవం పూర్తిగా నిలిపివేశారు. ఆరోజున అలంకార దర్శనం మాత్రమే భక్తులందరికీ అవకాశం . సాక్షి గణపతి, హఠ కేశ్వరం, పాల ధార, పంచదార, శిఖ రేశ్వరం, తదితర పరివారా ఆలయ ద్వారాలను కూడా మూసివేస్తారు. సెప్టెంబర్ 8 న ఉదయం ఐదు గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి, ఆలయ శుద్ధి సంప్రోక్షణ జరిపించిన తర్వాత ప్రాతః కాలం పూజలు ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 7:30 గంటల నుంచి శ్రీ స్వామి అమ్మవార్ల కు మంగళ హారతులు జరిపిస్తారు. మంగళ హారతుల సమయం నుంచి అనగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2.15 గంటల వరకు స్వామి అలంకార దర్శనం కల్పిస్తారు. సెప్టెంబర్ 8 వ తేదీ నాటికి ఆన్ లైన్ లో స్వామి స్పర్శ దర్శనం, , విరామ దర్శనం టికెట్లు పొందిన భక్తులకు మధ్యాహ్నం 2.15 గంటల నుంచి 4 గంటల వరకు శ్రీ స్వామి స్పర్శ దర్శనం కల్పిస్తారు. తిరిగి సాయంకాలం ఐదున్నర గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అలంకార దర్శనాలు కొనసాగుతాయి.

## ఇన్చార్జి పర్సనల్ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన జి. రామకృష్ణ..

కర్నూలు జిల్లా ప్రతినిధి ¯ సెప్టెంబరు 03..బుధవారం రోజు కర్నూలు ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజినీరు (మెకానికల్) గా పనిచేస్తున్న జే.రామకృష్ణ, కర్నూలు ఇంచార్జి పర్సనల్ ఆఫీసరుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయ సిబ్బంది రామకృష్ణని అభినందించారు .ఇందువెంట జే.రామకృష్ణ,కర్నూలు ఇంచార్జి పర్సనల్ ఆఫీసరుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు..



# మౌలిక సదుపాయాలు కల్పనతో మెరుగైన పాలన

**అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ: మంత్రి సుభాష్**

**రూ.1.89 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన**







రామచంద్రపురం ,సెప్టెంబర్ 3( శ్రీచక్ర)అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని దశలవారీగా ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం నిధులు వెచ్చించి విశేషంగా కృషి చేస్తుందని, తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడటంతో పాటు పట్టణాలు, గ్రామాలు మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలో 20 అభివృద్ధి పనులకు గాను మంజూరైన రూ. 1.89 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, పైప్ లైన్లు తదితర అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ కెవిఆర్ రాజు, వైస్ చైర్మన్ శివాజీ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ అధికారుల తో కలిసి శంకుస్థాపనలు చేశారు. స్థానిక 3వ వార్డులో 10 లక్షల 59 వేల అభివృద్ధి పనులు, 4వ వార్డ్ లో 7.74 లక్షల నిధులతో, 8వ వార్డులో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల 93 వేల నిధులతో, 5వ వార్డులో 5 లక్షలతో, 6వ వార్డులో 12 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి సుభాష్ తండ్రి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ ఇతర అధికారులతో భూమి పూజ కార్యక్రమం కొనసాగించారు. 13 వ వార్డులో 11.45 లక్షలు నిధులు, 10 వ వార్డు లో 3. 61 లక్షలు, 9 వార్డులో 3.80 లక్షలు, 16 వ వార్డులో సీసీ రోడ్డు, పైపులైన్ కోసం 13 లక్షలు, అలాగే 17 వార్డులో 4 లక్షల 98 వేలు, 20 వ వార్డులో 12.5 లక్షలు, 19 వార్డులో 15 లక్షలుతో,24 వార్డులో 14.31 లక్షలు,28 వార్డ్ లో 19 లక్షలు, 23వ వార్డులో 4.3 లక్షలు, అదే వార్డులో వాటర్ డ్రైన్ కోసం మరో 5 లక్షలు, 26 వార్డులో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం 15 లక్షలు, 27వ వార్డులో 5 లక్షలతో సిసి రోడ్డు మొత్తం వెరసి రూ. 1.89 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణాల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. కూటమి ఏడాది పాలనలో సుమారు రూ.1200 కోట్లు వెచ్చించి గుంతలు లేని రోడ్లు నిర్మించామన్నారు. అలాగే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ నిధుల ద్వారా రామచంద్రపురం నియోజవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్లు నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ దీనావస్థకు చేరుకున్నాయని, అభివృద్ధి, సంక్షేమం ఊసే లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గ చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా ఏడాది కాలంలోనే రూ.125 కోట్లు నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి పనులు చేశామని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఒక్క రామచంద్రపురం పట్టణంలోనే సుమారు 5 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, పైపులైన్లు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా సాగిస్తామన్నారు. మంత్రి తండ్రి సత్యం, చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సుభాష్ చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతూ రామచంద్రపురం నియోజకవర్గాన్ని అన్ని విభాగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శివాజీ, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, ఏఈలు సునీల్, ప్రభాకర్, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కవల నానాజీ, చందమామ వాసు, ఫణి తేజ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరం:మంత్రి సుభాష్ జనసేన యువనేత నాగేంద్ర ఆధ్వర్యంలో అట్టహాసంగా పవన్ పుట్టిన రోజు వేడుకలు

**వందమంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ**

**భారీ బైక్ ర్యాలీతో మండలంలో పలుచోట్ల వేడుకల్లో పాల్గొన్న నాగేంద్ర.**

**గజమాలతో మంత్రి సుభాష ,ఇన్చార్జి చంద్రశేఖర్ లకు ఘనసత్కారం**







కాజులూరు, సెప్టెంబర్ 3 (శ్రీచక్ర)డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన జనం మెచ్చిన నాయకుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు . ఈ మేరకు కాజులూరు పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు వేడుకలు కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో తిరుమల ఫంక్షన్ హాల్ నందు బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత దేగల నాగేంద్ర ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సేవలు ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని కొనియాడారు. ఎన్నికల ముందు ప్రతిపక్షాలు పవన్ కళ్యాణ్ విజయాన్ని అడ్డుకోవాలని ఎన్నో ఎత్తులు వేశారని గుర్తు చేశారు. అసెంబ్లీ గేటు కూడా దాటనీమంటూ నాడు ఎగతాళి చేసిన వారి అడ్రస్ గల్లంతయ్యిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. నాటి ప్రగల్భాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పి వారికి 11 సీట్లకే పరిమితం చేశారని మంత్రి సుభాష్ ఈసందర్భంగా గుర్తు చేశారు. పవన్ 54వ పుట్టినరోజు వేడుకలను తన సమక్షంలో జరగడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయసాధనలో బాగంగా ఆయిన అడుగుజాడల్లో పని చేస్తూ సామాజిక సేవలో మేము సైతం అంటూ ముందుకు వెళుతున్నా మన్నారు. ఓటమి గెలుపు నాకు పునాది అనే బలమైన మాటను పవన్ కళ్యాణ్ జీవితంలో నిరూపణ అయిందని పేర్కొన్నారు. మనలో ఎన్ని మనస్పర్ధలు ఉన్నప్పటికీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తరుపున ఎవరు నిలబెట్టిన వారికి మనస్ఫూర్తిగా పనిచేయాలని చంద్రశేఖర్ సందర్భంగా ఆయా పార్టీ శ్రేణులను కోరారు .అనంతరం జనసేన యువనేత నాగేంద్ర ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ బర్తడే భారీ కేక్ ను మంత్రి తదితరులు కట్ చేసి కూటమి నేతలకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సుభాష్,పోలిశెట్టి చంద్రశేఖర్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న గుబ్బల యేసు రాజు, తోట కృష్ణ చేతులు మీదుగా నాగేంద్ర సమకూర్చిన సుమారు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని డాక్టర్ దేగల నాగేంద్ర మంత్రి సుభాష్, చంద్రశేఖర్ లను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు ,జనసేన పార్టీ శ్రేణులు ,కూటమి పార్టీకి చెందిన పలువురు నేతలు భారీ స్థాయిలో తరలివచ్చి పాల్గొన్నారు. అనంతర మండలకేంద్ర మైన కాజులూరుతోపాటు మండలంలో పలు చోట్ల ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన పవన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు దేగల నాగేంద్ర ఆధ్వర్యంలో సుమారు 70 బైకులతో గొల్లపాలెం నుండి కాజులూరు మీదుగా కుయ్యేరు వరకు భారీ బైక్ ర్యాలీతో భయాలు దేరి వెళ్ళి ఆయా చోట్ల జరిగిన పుట్టినరోజు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న చౌక బియ్యం

**- బస్తాల కొద్ది అక్రమాలు అధికారుల అండతో పేదల బియ్యం స్మగ్లర్ల పరం**

**అక్రమ దారులతో అధికారుల కుమ్మక్కు**

**అక్రమ దారులు ఇచ్చే ముడుపులతో అధికారుల ఖుషి**

**నేరుగా రైసు మిల్లులకు చేరుతున్న చౌక బియ్యం - అక్కడే పాలిష్**

**నాయకులకు సన్మానాలు సత్కారాలు చేస్తున్న స్మగ్లర్లు**

బద్వేలు,ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న చౌక బియ్యం అధికారుల అండతో పెద్ద మొత్తంలో నల్ల బజారుకు తరలిపోతుంది బద్వేల్ కేంద్రంగా ప్రతినెల టన్నులకొద్దీ చౌక బియ్యం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు ఇది చాలాకాలంగా జరుగుతున్న విషయం ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారు తమకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికారపక్షం ప్రతిపక్షం నేతలకు పండుగ రోజుల్లో సన్మానాలు సత్కారాలు చేసి వారు మెప్పు పొందుతుంటారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఉగాది రంజాన్ పండుగ రోజుల్లో నాయకులకు సన్మానం సత్కారాలు జరిపిన సందర్భాలు ఉన్నాయి చౌక బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ప్రతినెల చౌక బియ్యం తరలించడం వల్ల అన్ని ఖర్చులు పోను కోటి రూపాయలు వరకు ఒక్కో అక్రమ దారునికి మిగులుతుందని విశ్వసనీయ సమాచారం సంబంధిత అధికారులకు అన్ని తెలిసి కూడా కనీసం నామమాత్రం చర్యలు తీసుకోవడం లేదుచౌక బియ్యం తరలించే వారు ఇచ్చే ముడుపులు కారణమని సమాచారం బద్వేలు కేంద్రంగా ప్రతి వార్డులో ఇంటికి వెళ్లి చౌక బియ్యాన్ని సేకరిస్తున్నారు కిలో 20 రూపాయలు ప్రకారం తీసుకుంటున్నారు చౌక బియ్యం తరలిస్తున్న వారు ఎవరు అనే విషయం ప్రత్యేకంగా చెప్పన అవసరం లేదు ఏ సమయంలో చౌక బియ్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారు తరలిస్తున్న వెహికల్ నెంబర్ తో సహా అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ వారు ఏమి తెలియనట్లుగానే వ్యవహరిస్తారు రేషన్ బియ్యం ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు బద్వేల్ లో ఉన్నాయంటే ప్రతినెల ఏ స్థాయిలో అక్రమ రవాణా జరుగుతుందో చెప్పకనే తెలిసిపోతుంది బద్వేలు గోదాం నుంచి చౌక డిపోలకు రేషన్ బియ్యం చేరుతాయి ప్రతి నెల వచ్చే ఈ రేషన్ బియ్యం కొన్నిసార్లు డిపోలకు చేరకముందే నేరుగా గోదాం నుంచి స్టగ్లర్ల ప్రవేట్ గోడౌన్లకు చేరుతుంటాయి ఇది కూడా సంబంధిత అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోరు సమయం లేనప్పుడు రేషన్ బియ్యాన్ని కొద్దిరోజులపాటు నిలువ ఉంచేందుకు స్మగ్లర్లు బద్వేలు కేంద్రంగాదాదాపు 10 వరకు ప్రైవేట్ గోదాములు ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం స్మగ్లర్ల నెట్వర్క్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు రేషన్ బియ్యం నిల్వ ఉంచే ప్రైవేటు గోడౌన్లు గురించి సంబంధిత అధికారులకు తెలియదా ?అంటే ఎంతో బాగా తెలుసు కానీ ఏమాత్రం చర్యలు తీసుకోరు గతంలో బద్వేలు గోదాము లో పనిచేసిన ఒక అధికారి నేరుగా ఒక స్మగ్లర్ ఏర్పాటుచేసిన వాహనంలో రేషన్ బియ్యాన్ని లోడ్ చేస్తూ ఉన్నత అధికారులకు పట్టుపడ్డాడు ఆ తర్వాత స్మగ్లర్లే పై అధికారులతో మాట్లాడి వారు అడిగిన ముడుపులిచ్చి తిరిగి అదే అధికారిని బద్వేలు గోదాంకు తెచ్చుకున్నారు గోదాంలో పనిచేస్తున్న కొందరు ప్రైవేట్ వ్యక్తులద్వారా ఈ వ్యవహారం నడుస్తున్నట్లు సమాచారం ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు నల్ల బజారుకు ప్రైవేటు వ్యక్తుల సాయంతో తరలించారు ఈ విషయంపై అధికారులకు లికిత పూర్వక ఫిర్యాదులు వచ్చినప్పటికీ తాము ఎన్నికల నిర్వాహనకు వచ్చిన అధికారులమని చెప్పి ఫిర్యాదులు పక్కన పెట్టారు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ఫిర్యాదులు అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ సిబ్బంది స్మగ్లర్లను తమదైన పద్ధతిలో బెదిరించి బాగానే వారి నుంచి ముడుపులు దండుకున్నారు సమయంలో వారికి సన్మానాలు సత్కారాలు చేస్తూ ఉంటారు ఎక్కువ శాతం రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు రవాణా చేస్తుండగా మిగిలిన బియ్యాన్ని ముందుగానే ఒప్పందం చేసుకున్న రైస్ మిల్లులకుతరలించి అక్కడ పాలిష్ పట్టించి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తుంటారు గతంలో బద్వేలు పట్టణంలో అధికారులు రెండు మూడు రైస్ మిల్లులో పాలిష్ పట్టిన రేషన్ బియ్యం పట్టుకున్న సందర్భాలు లేకపోలేదు ఇవి కేవలం నామమాత్రం చర్యలే ప్రతినెల 300 నుంచి 350 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్మగ్లర్ల పరం అవుతుందంటే వారి నెట్వర్క్ ఏ స్థాయిలో ఉందో తెలిసిపోతుంది వారి అక్రమ సంపాదన కూడా కంప్యూటర్ లెక్కలు కూడా అందవని చెప్పాలి పైకి పెద్ద మనుషుల స్థాయిలో చలామణి అయ్యే ఆ స్మగ్లర్లు ఎవరు అనేది అందరికీ బాగా తెలుసు బద్వేల్ లో ఒక స్మగ్లర్ కేవలం సైకిల్ పై తిరుగుతూ పైకి బిల్డప్ ఇస్తుంటాడు దాదాపు ఐదు కోట్ల రూపాయలతో ఇప్పుడు ఇంటి నిర్మాణం బద్వేలు పట్టణంలో చేస్తున్నాడు

# జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రా రికార్డ్




విజయవాడ, సెప్టెంబర్ 3, ఏపీలో కూటమి ప్రభుత్వం మరో సరికొత్త రికార్డు సృష్టించింది. జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో జీఎస్టీ వృద్ధి నమోదు అయింది. దేశ సగటు వృద్ధి పది శాతం కాగా.. ఏపీలో రెట్టింపు వృద్ధి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జివిస్టి వసూళ్లలో వెనుకబడి ఉంది. దీంతో విపక్షం సైతం దీనిని ప్రచారాస్త్రంగా మార్చుకుంది. దానికి కారణం లేకపోలేదు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జీఎస్టీ వసూళ్లలో వెనుకబాటు కనిపించడంతో.. ఇదే నా సంపద సృష్టి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించడం ప్రారంభించింది. దీనికి సమాధానం కూడా ఇవ్వలేకపోయింది కూటమి. అయితే గత ఏడాదిగా చేసిన ప్రయత్నం గత నెల నుంచి కనిపించింది. జూలై నెలలో జీఎస్టీ వసూళ్లలో పురోగతి ప్రారంభం అయింది. ఆగస్టు నెలకు సంబంధించి ఏకంగా 21% వృద్ధి కనిపించడం విశేషం.దేశంలో జీఎస్టీ వృద్ధి గత ఏడాదితో పోల్చుకుంటే 10% పెరిగింది. కానీ ఏపీకి వచ్చేసరికి 21 శాతానికి పెరగడం మాత్రం గుర్తించాల్సిన అంశం. 2025 ఆగస్టులో రూ.3989 కోట్ల రాబడి వచ్చింది జివిస్టి ద్వారా. దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక రాబడి అని అధికారులు చెబుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ నికోబార్ దీవులను మినహాయిస్తే జీఎస్టీ వసూళ్లలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది ఆగస్టులో జివిస్టి వసూలు రూ.3298 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే ఆగస్టులో రూ.3989 కోట్లు రావడం విశేషం.2018 నుంచి జివిస్టి అమల్లోకి వచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టిస్తామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. క్షేత్రస్థాయిలో జీఎస్టీ వసూలు చూస్తుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉన్నాయి. వాస్తవానికి 2023 ఆగస్టు తో పోలిస్తే.. 2024 ఆగస్టులో నికర జీఎస్టీ వసూలు 14.38 శాతానికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళ్లు అయితే 14.67% వృద్ధిని నమోదు చేశాయి. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు తప్పలేదు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ ద్వారా రూ.21,164 కోట్ల ఆదాయం వచ్చింది.. అదే 2025లో ఇది రూ.22352 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇంధన రంగంలో కూడా వృద్ధి పెరిగింది. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్ల వివరాలు చెప్పేందుకు ముందుకు వచ్చారు వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు. గత ఏడాదితో పోలిస్తే వసూళ్లు బాగా పెరిగాయని.. పెట్రోల్ అమ్మకాలు పెరగడం వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ పెరుగుతూ వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జీఎస్టీ వసూళ్లు కొన్ని నెలల పాటు తగ్గాయి. దీనిపై విమర్శలు రావడంతో సీఎం చంద్రబాబు స్పందించారు. వరుసగా సమీక్షలు నిర్వహించారు. అవి ఫలితం ఇవ్వడం ప్రారంభించాయి. జీఎస్టీ లో పెరుగుదల మొదలైంది.

# వైజాగ్ చుట్టూ పార్టీల చక్కెర్లు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 3, సరిగ్గా గమనిస్తే ఏపీలోని ప్రధాన పొలిటికల్ పార్టీలన్నీ వైజాగ్ మీదే పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ముద్ర వేసిన ఆయా పార్టీలు ఇప్పుడు వైజాగ్ తమ కార్య స్థానంగా చేసుకోవాలని చూస్తున్నాయి. వైజాగ్ నుంచి ఉత్తరాంధ్ర మొత్తం వ్యాపించాలనేది వాటి వ్యూహంగా స్పష్టం అవుతోంది. ప్రస్తుతం ఏపీలో టిడిపికి అత్యంత బలమైన ప్రాంతం ఏది అంటే అమరావతి అనే చెప్పాలి. 2019 నుంచి 2424 మధ్యలో జరిగిన పరిణామాలు అమరావతి ప్రాంతంలో టిడిపిని బలమైన శక్తిగా మార్చాయి. అక్కడ రైతులు గ్రామస్తులు టిడిపికి పూర్తి పట్టం కట్టారు. దానితో పాటు వైజాగ్‌ను కూడా తమ గుప్పెట్లో పెట్టుకుంటే రాజకీయంగా తిరుగు ఉండదని టిడిపి భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి భావి అధినేత నారా లోకేష్ పదే పదే వైజాగ్ వెళ్లడం పెద్ద కార్యక్రమాలన్నిటికీ వైజాగ్‌ని వేదిక చేసుకోవడం ఆ పార్టీ వ్యూహంపై స్పష్టతనిస్తోంది. అలాగే గూగుల్ టిసిఎస్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు వైజాగ్‌ని కేంద్రంగా చేస్తూ ఈ రాష్ట్రంలో మరో సైబరాబాద్‌గా విశాఖకు గుర్తింపు తెచ్చే ప్రయత్నంలో తెలుగుదేశం ఉంది. అమరావతి తోపాటు వైజాగ్‌పై కూడా పూర్తి పట్టు సాధిస్తే భవిష్యత్తులో అడ్డే ఉండదనేది టిడిపి వ్యూహం అంటున్నారు ఎనలిస్ట్ లు రాయలసీమ జిల్లాల్లో బలంగా ఉన్న వైసిపి రాజధాని ప్రాంతంలో మాత్రం బాగా దెబ్బతింది. మూడు రాజధానుల బిల్లు తేవడం, అమరావతి రైతులపై నిర్బంధం వంటివి ఆ ప్రాంత ప్రజలు వైసిపికి దూరం జరిగేలా చేశాయి. ఇప్పటికీ అమరావతిపై పార్టీ స్టాండ్ ఏమిటి అనేది కింది స్థాయి నేతలకూ అర్థం కావడం లేదు. కానీ వైజాగ్‌ను మాత్రం తమ కార్యక్రమాలకు వేదికగా చేసుకోవాలని ఆ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లు వైజాగ్ చాలా ప్రాధాన్యత కల్పించింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో వైసిపి గెలిచుంటే వైజాగ్‌నే ఏపీకి రాజధానిగా మార్చేసి ఉండేది. ఆ మేరకు ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఒకటికి రెండుసార్లు ప్రస్తావించారు కూడా.అయితే 2019-24 మధ్య పార్టీ కీలక నేతలు విజయసాయిరెడ్డి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లాంటి వాళ్ళ మధ్య కీచులాటలు రియల్ ఎస్టేట్ గొడవలు విశాఖలో పార్టీని దెబ్బతీశాయి. తర్వాత వైవీ సుబ్బారెడ్డిని అక్కడ కీలక నేతగా ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసింది. 24 ఎన్నికల తర్వాత కొంతకాలం సైలెంట్‌గా ఉన్న వైసీపీ ఈమధ్య మళ్లీ దూకుడు పెంచుతోంది. బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ లాంటి మాజీ మంత్రులు విశాఖ నుంచే ప్రస్తుత ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలుపెట్టారు. ఎలాగైనా ఉత్తరాంధ్రలో మళ్ళీ బలపడాలనేది వైసీపీ ఆలోచన. రాయలసీమలో తాము బలంగా ఉన్నామని ఉత్తరాంధ్రలో కూడా బలపడితే తమ కొట్టే ఉండదనేది వైసిపి వ్యూహంగా కనిపిస్తోంది అనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.జనసేన మొదటి నుంచి వైజాగ్ మీద పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గోదావరి జిల్లాలు జనసేనకు అంతకుముందు ప్రజారాజ్యానికి అండగా ఉన్న మాట వాస్తవం. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఒక్క సీటు కూడా తూర్పుగోదావరి జిల్లా నుంచి. అయినప్పటికీ విశాఖపై పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రేమ చూపిస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన భీమవరంతోపాటుగా గాజువాక నుంచి కూడా పోటీ చేశారు. కానీ గెలిస్తే ఆయన అక్కడ స్థానికంగా ఉండరు అనే ప్రచారం ఎక్కువగా జరగడంతో గాజువాకలో ప్రజలు ఓటు వేయలేదు అని జనసేన చెబుతోంది.2019-2024 మధ్య పవన్ కల్యాణ్ వైజాగ్‌లో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టే ప్రయత్నం చేశారు. అప్పట్లో నోవాటెల్ ఇన్సిడెంట్ ఆయనకు పెద్ద ప్రచారం కల్పించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన ఫోకస్ ఎక్కువగా ఉత్తరాంధ్ర మన్యం ప్రాంతాలపైన ఉంది. స్వయంగా అక్కడ పర్యటించడం, రోడ్లు వేయించడం వంటి కార్యక్రమాలతో పాటుగా ఇటీవల "సేన తో సేనాని" కార్యక్రమాన్ని కూడా వైజాగ్ లోనే నిర్వహించారు పవన్ కల్యాణ్. మెట్రోపాలిటన్ సిటీ అయినందన అన్ని అవకాశాలు ఉన్న విశాఖలో యంగ్ జనరేషన్ ని ఆకట్టుకుంటే జనసేనకు అడ్డే ఉండదనేది ఆయన ఆలోచన. గోదావరి జిల్లాల నుంచి ఉత్తరాంధ్ర వరకు జనసేన ముద్ర బలంగా వేసే వ్యూహంలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకుల అంచనా.ఎలాగైనా ఏపీలో బలపడాలని చూస్తున్న బిజెపికి మిగిలిన ఏకైక మార్గంగా వైజాగ్ కనిపిస్తోంది. అందుకే గతంలో కన్నా లక్ష్మీనారాయణ సోము వీర్రాజు ఇలాంటి వాళ్లకు బీజేపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన కమలం పార్టీ మొన్నటి వరకు ఒకప్పుడు వైజాగ్ ఎంపీగా పని చేసిన పురందేశ్వరి, ప్రస్తుతం వైజాగ్ వాసి మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. వైజాగ్‌లో ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన జనాభా ఎక్కువగా ఉండటం వాళ్లలో బిజెపికి పట్టు ఉండడంతో ముందు ఆ ప్రాంతంలో బలపడితే తర్వాత నెమ్మదిగా ఏపీలోని మిగతా ప్రాంతాలకు విస్తరించ వచ్చనేది వారి ఆలోచన.ఉమ్మడి చిత్తూరు మినహా రాయలసీమలో వైసిపి, అమరావతి ప్రాంతంలో టీడీపీ, గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో వైజాగ్‌ను ఒక అవకాశంగా బీజేపీ భావిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. జీవీఎల్ నరసింహారావు లాంటి బీజేపీ నేతలు కూడా నెమ్మదిగా వైజాగ్‌లో పార్టీని విస్తరించే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఇలా అన్ని పార్టీలూ రాజకీయంగా వైజాగ్‌లో ముద్ర వేసే ప్రయత్నంలో పోటీ పడుతున్నాయి. ఇంతకూ వైజాగ్ సహా ఉత్తరాంధ్ర వాసులు ఏ పార్టీని అక్కున చేర్చుకుంటారో కాలమే తేల్చాలి.

# జగన్ తప్పు చేస్తున్నారా,,, రైట్ చేస్తున్నారా



విజయవాడ, సెప్టెంబర్ 3,వైసీపీ చీఫ్ జగన్ తప్పు చేస్తున్నారు. అసెంబ్లీకి గైర్హాజరవుతూ ఆయన తనకు వచ్చే సానుభూతిని కూడా కాదనుకుంటున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సమాన వయస్కుడు, రాజకీయంలో సహచరుడు అయిన చంద్రబాబు తనకంటే వయసులోనూ, అనుభవంలోనూ చిన్నవాడైన జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు మూడున్నరేళ్ల పాటు శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. అవమానాలను భరించారు. జగన్ కాకపోయినా వైసీపీ నేతలు చాలా మంది చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నా ఆయన నవ్వుతూ స్వీకరించారు. అదే ఆయనకు వరంగా మారింది. 2024 శాసనసభ ఎన్నికల్లో ఆయనకు సింపతీ తెచ్చి పెట్టడానికి అసెంబ్లీ సమావేశాల్లో మాటలు పడటం కూడా ఒక కారణమని అంగీకరించాలి. ఒక పొరుగున ఉన్న తెలంగాణలోనూ కేసీఆర్ శాసనసభకు వెళ్లడం లేదు. అక్కడ కూడా తన కంటే వయసులో, అనుభవంలో చిన్నవాడైన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటంతో కేసీఆర్ శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్నారు. అయితే కేసీఆర్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. కేసీఆర్ రాకపోయినా బలమైన గొంతుకలు వినిపించే నేతలు బీఆర్ఎస్ లో ఉన్నారు. కేసీఆర్ కు దీటుగా మాట్లాడే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి వారు అధికార పక్షాన్ని ఇరుకున పెట్టగలరు. కానీ జగన్ కు ఉన్న పది మంది శాసనసభ్యుల్లో అటువంటి వారు లేకపోవడం కొంత ఇబ్బందికరమే. అయినా జగన్ శాసనసభకు వచ్చి అవమానాలు పడినా తర్వాత ఆనందం దక్కుతుందని వైసీపీ నేతలే ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విసిరిన సవాల్ కు ఏ మేరకు స్పందించాలన్నది చూడాలి. చంద్రబాబు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని చంద్రబాబు వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఎవరిది విధ్వంసమో? ఎవరిది అభివృద్ధో తేల్చుకుందామని అన్నారు. జగన్ శాసనసభకు వచ్చినా ఎద్దేవా చేస్తారు. ఆయన ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తారు. పవన్ కల్యాణ్, లోకేశ్ లు మాత్రమే కాకుండా చంద్రబాబు ప్రాపకం పొందేందుకు, లోకేశ్ నుంచి మన్ననలను పొందేందుకు టీడీపీ నేతలు ఖచ్చితంగా రెచ్చి పోతారు. అది జగన్ కు అడ్వాంజేజీ అవుతుంది. కొద్ది సమయం అవమానాలు పడినా భవిష్యత్ లో రాజకీయంగా లాభం చేకూరుతుంది. కానీ జగన్ తన మొండి పట్టు వీడటం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప శాసనసభకు వెళ్లనని భీష్మించుకుని కూర్చున్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష హోదా నాలుగేళ్లు ఇవ్వను కాక ఇవ్వదు. కానీ జనం దృష్టిలో జగన్ శాసనసభకు గైర్హాజరవుతున్నారన్న పేరు మాత్రం మూటగట్టుకోక తప్పదు. దాని కంటే కొన్ని రోజులు అవమానాలు భరించడానికి జగన్ సిద్ధమయితే అది తమకు లాభిస్తుందని కొందరు వైసీపీ నేతలు చెబుతున్నప్పటికీ జగన్ చుట్టూ ఉన్న కోటరీ మాత్రం పడనివ్వడం లేదని తెలిసింది. జగన్ శాసనసభ కు వెళ్లనంత వరకూ కూటమి పార్టీ నేతలు సవాళ్ల మీద సవాళ్లు విసురుతూనే ఉంటారు. అంది వచ్చే అవకాశాన్ని జగన్ కావాలని కాదనుకుంటన్నట్లే కనిపిస్తుంది.

# ఇక అమరావతి పరుగులు

అమరావతి, సెప్టెంబర్ 3, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీ సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. అలాగే స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేలా ఏపీ సర్కారు అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం 52వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమరావతి నిర్మాణ పనులపై ప్రధానంగా దృష్టి సారించారు. రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అలాగే సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఏడు అంశాలకు ఆమోదం లభించింది. అమరావతిలో కీలక ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. అమరావతిలో హెల్త్ సిటీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ హెల్త్ సిటీ పరిధిలోనే బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ బయో డిజైన్ ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య సేవలు అందిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యులు అయ్యేందుకు ఏడు దేశాల నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో బయో డిజైన్ ప్రాజెక్టును కూడా స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి తేవాలని ఆదేశించారు.మరోవైపు అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం, స్పోర్ట్స్ సిటీ, ఐకానిక్ బ్రిడ్జి, స్మార్ట్ ఇండస్ట్రీస్, రోప్ వే, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహదపడుతుంది. ఆయా ప్రాజెక్టుల డిజైన్ దగ్గర నుంచి రెవెన్యూ జనరేషన్, నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనుంది.మరోవైపు అమరావతి రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ మీద చంద్రబాబు కీలక సూచనలు చేశారు. డిజైన్లను ఆమోదించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ముందుకొచ్చిన సంస్థలకు భూములు ఇచ్చేందుకు సీఎం అంగీకారం తెలిపారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి.. వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చేపట్టాలని స్పష్టం చేశారు.



# సీబీఐకి సుగాలి ప్రీతి కేసు

విజయవాడ, సెప్టెంబర్ 3, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసును ఏపీ ప్రభుత్వం మరోసారి కేంద్ర దర్యాప్తు సంస్థకు (సీబీఐ) అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత వైసీపీ హయాంలో సుగాలి ప్రీతి కేసు సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు తీరు సరిగా జరగకపోవటంతో.. ఈ కేసును మరోసారి రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు సరిగా జరగలేదని భావిస్తున్న నేపథ్యంలో మరోసారి సీబీఐకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గురువారం రోజున జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయంపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో కనిపించింది. సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూసుగాలి ప్రీతి మృతదేహం కనిపించడం అప్పట్లో సంచలనం రేపింది.మరోవైపు సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఇటీవలఈ విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద సంచలన వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుగాలి ప్రీతి కేసు వెలుగులోకి తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. కర్నూలులో జనసేన కార్యకర్తలతో కలిసి పవన్ కళ్యాణ్ పోరాటంతోనే సుగాలి ప్రీతి కేసు చర్చనీయాంశమైంది. అయితే అప్పట్లో తనకు అండగా నిలిచిన, తన పోరాటానికి మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆరోపిస్తున్నారు. అయితే జనసేన పోరాటంతోనే ఈ కేసు సీబీఐకు అప్పగించారని.. తమ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి స్థలం, పొలం . వచ్చాయని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. అలాంటి తమపై సుగాలి ప్రీతి తల్లి విమర్శలు చేయడం బాధకరమంటూ పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.సబ్బు, లిక్విడ్ అవసరమే లేదు గిన్నెలు క్లీన్ చేయడానికి బిర్యానీ ఆకులు ఉంటే చాలు,ఎలా వాడితే వంటసామాన్లు మెరుస్తాయో తెలుసానేను చేసిన పోరాటాన్ని సుగాలి ప్రీతి తల్లి మర్చిపోవడం బాధాకరం:

# విశాఖలో గల్లీ బాయ్ గా పవన్


విశాఖపట్టణం, సెప్టెంబర్ 3, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరంతో ఎంతో అనుబంధం ఉంది. సినీ రంగంలో టర్నింగ్ పాయింట్ కు విశాఖపట్నం. రాజకీయాల్లో మార్గదర్శకం చేసింది కూడా ఇదే నగరం. చాలా సందర్భాల్లో ఈ విషయాన్ని చెప్పుకొచ్చారు పవన్ కళ్యాణ్. పవన్ కళ్యాణ్ ఎక్కువగా విశాఖ నగరాన్ని ఇష్టపడడానికి అవే కారణాలు. ఇప్పటి సినిమా హీరోల మాదిరిగా పవన్ కళ్యాణ్ 20 ఏళ్లకే సినిమాల్లోకి రాలేదు. అసలు ఆయన సినిమా రంగంలోకి వచ్చే ఛాన్స్ లేదు. కానీ పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరం సినిమాలకు అవకాశం కల్పించింది. అలా సినిమా ఛాన్సుల కోసమే విశాఖ నగరానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు చాలా అనుబంధం ఏర్పడింది. విశాఖ నగరంలో ప్రతి గల్లీ పవన్ కళ్యాణ్ కు తెలుసు. అంత అనుబంధం ఆయనది.సోదరుడు చిరంజీవి సినిమా ఇండస్ట్రీలో మెగాస్టార్. మరో సోదరుడు నాగబాబు నిర్మాతగా ఉన్నారు. మరోవైపు ఆర్టిస్టుగా కూడా రాణిస్తున్నారు. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ సినిమా ఎంట్రీ ఆలోచన చిరంజీవి భార్యది. అయితే అప్పటికే సిగ్గు, బిడియంతో ఉండేవారు పవన్ కళ్యాణ్. అందుకే యాక్టింగ్ లో శిక్షణ ఇప్పించాలని చిరంజీవి భావించారు. విశాఖ నగరంలో సత్యానంద్ దగ్గర శిక్షణ తీసుకున్న చాలామంది హీరోలు సినిమా రంగంలో రాణించారు. అలా పవన్ కళ్యాణ్ విశాఖ నగరంలో అడుగు పెట్టారు. సంగం-శరత్ థియేటర్ల ప్రాంతంలో అప్పట్లో ఉండేవారు. అలా సత్యానంద్ శిక్షణ లో రాటు తేలిన పవన్ అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి సినిమా ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యారు. తొలి సినిమాతో మెగాస్టార్ సోదరుడు గా పరిచయమైన పవన్.. తరువాత వెనుదిరిగి చూసుకోలేదు. సినిమాల జయప జయాలతో పని లేకుండా.. తనకంటూ ఒక స్టార్ డం ఏర్పాటు చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో పవర్ స్టార్ గా ఎదిగారు. అయితే తనకు నటుడిగా అవకాశం ఇచ్చింది విశాఖ నగరం అని సగర్వంగా చెబుతుంటారు పవన్.రాజకీయంగా కూడా పవన్ కళ్యాణ్ కు మార్గదర్శకం చేసింది విశాఖ నగరం. 2019 ఎన్నికల్లో తొలిసారిగా బరిలో దిగింది జనసేన పార్టీ. అప్పుడే పవన్ కళ్యాణ్ గాజువాక నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అక్కడ త్రిముఖ పోటీలో రెండో స్థానంలో నిలిచారు. ఓటమి చవిచూసినా నియోజకవర్గ ప్రజలకు పల్లెత్తు మాట అనలేదు. పైగా విశాఖ నగరం పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విశాఖ ప్రజలకు చాలా సార్లు అండగా నిలిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ పర్యటనకు వస్తే వైసిపి ప్రభుత్వం మూడు రోజులపాటు నిర్బంధించింది. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ రాజకీయంగా మరింత రాటుదేలారు. రాజకీయంగా బలమైన ఉనికి చాటుకునే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఉభయగోదావరి జిల్లాల కంటే విశాఖలోనే పవన్ అభిమానులు ఎక్కువ. పవన్ వ్యక్తిత్వాన్ని సమర్థించే వారు ఎక్కువ. అందుకే విశాఖపట్నం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు పవన్ కళ్యాణ్. జనసేన తరఫున ఎక్కువమంది ఎమ్మెల్యేలు అయ్యారు కూడా ఈ జిల్లాల నుంచే. పార్టీ ఎటువంటి కార్యక్రమాలు మొదలుపెట్టినా విశాఖని ఎంపిక చేసుకుంటారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగాల్లో గుర్తింపు తీసుకొచ్చింది విశాఖ అని సగర్వంగా చెబుతుంటారు.



# స్పోర్ట్స్ న్యూస్

## సంతోషకరమైన క్షణం.. విషాదంగా మారింది.. తొక్కిసలాట ఘటనపై కోహ్లీ భావోద్వేగం

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ టైటిల్ విజయోత్సవాల సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తాజాగా స్పందించారు. ఫ్రాంచైజీ చరిత్రలోనే అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 4న జరిగిన ఈ దుర్ఘటన జీవితంలో మర్చిపోలేనిదంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ మేరకు ఆర్సీబీ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ ప్రకటన విడుదల చేశారు.'జూన్ 4న జరిగిన హృదయ విదారక ఘటన ఎవరూ ఊహించనిది. మా ఫ్రాంచైజీ చరిత్రలోనే అత్యంత సంతోషకరమైన క్షణంగా ఉండాల్సిన రోజు విషాదంగా మారింది. తొక్కిసలాటలో చనిపోయిన, గాయపడిన అభిమానుల కోసం ప్రార్థిస్తున్నా. ఈ నష్టం ఇప్పుడు మనలో ఒక భాగం. మేమంతా జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా ముందుకు సాగుతాం' అని కోహ్లీ తన ప్రకటనలో రాసుకొచ్చారు.పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని (ఎఖఒ 2025) గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం జూన్ 4న నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాటజరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు నష్ట పరిహారం ప్రకటించింది.ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు ఇవ్వనున్నట్లు శనివారం ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. బెంగళూరులో జరిగిన దురదృష్టకర ఘటన ఆర్సీబీ కుటుంబానికి తీవ్ర బాధను కలిగించినట్లు పేర్కొంది. బాధిత కుటుంబాలకు అండగా ఉండేందుకు ఆర్సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.కాగా, ఇప్పటికే ఆర్సీబీ బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఖీఅః కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేసి గాయపడిన వారికి సాయం చేస్తామని అప్పట్లో ప్రకటించింది. ఇప్పుడు నష్ట పరిహారం రూ.25 లక్షలుగా ప్రకటించడం గమనార్హం.




## బెంగళూరు బుల్స్‌కు మరో ఓటమి

దబాంగ్ ఢిల్లీ కెప్టెన్ అశు మాలిక్ ఈ మ్యాచ్‌లో 15 పాయింట్లతో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభం నుంచే ఢిల్లీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మూడో నిమిషంలో 2-1 ఆధిక్యంలో ఉన్నప్పుడు.. ఢిల్లీ డిఫెన్స్ 'డూ ఆర్ డై' రైడ్‌లో బుల్స్ రైడర్ ఆకాష్ షిండేను ఔట్ చేసి తమ బలమైన వ్యూహాన్ని చూపించింది. ఐదో నిమిషంలో అశు మాలిక్ చేసిన సూపర్ రైడ్‌తో ఢిల్లీ స్కోర్ 6-1కి పెరిగి బెంగళూరు బుల్స్‌ను ఆలౌట్ చేసే దిశగా నెట్టింది. సూపర్ టాకిల్ సమయంలో కూడా అశు మాలిక్ పాయింట్లు సాధించాడు. అనంతరం ఢిల్లీ డిఫెన్స్ అద్భుతంగా పనిచేసి 10-3 ఆధిక్యం సాధించింది.ఢిల్లీ ఆలౌట్ తర్వాత కూడా పాయింట్లు సాధిస్తూ ఆధిక్యాన్ని 12-3కి పెంచుకుంది. అయితే యోగేష్.. అశు మాలిక్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు బుల్స్ కొంత ఊరట పొందింది. కానీ ఢిల్లీ జట్టు ఆటగాడు నీరజ్ మళ్లీ ఆధిక్యాన్ని 8 పాయింట్ల తేడాతో నిలబెట్టాడు. హాఫ్‌టైమ్ సమయంలో 21-11 ఆధిక్యంలో నిలిచింది. రెండో సగంలో అశు మాలికత్ మరోసారి బుల్స్‌ను ఆలౌట్ చేసి ఢిల్లీకి 28-13 ఆధిక్యం తెచ్చి పెట్టాడు. చివరి ఐదు నిమిషాల్లో బుల్స్ పోరాటం కొనసాగించినప్పటికీ.. అప్పటికే ఆలస్యం కావడంతో పాయింట్ల తేడాను పూడ్చలేకపోయింది. దీంతో దబాంగ్ ఢిల్లీ 41-34 తేడాతో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఢిల్లీ జట్టులో నీరజ్ నర్వాల్(7), ఫజల్ అత్రాచలి, సౌరవ్ నందల్(చెరో 3 పాయింట్లు) కూడా బాగా ఆడారు. మరోవైపు బెంగళూరు బుల్స్‌లో ఆకాష్ షిండే(3) నిరాశపరిచాడు. అయితే ఆకాష్ మాలిక్(8), అలీరేజా మీర్జైన్(10) కొంత మెరుగైన ప్రదర్శన కనబరిచారు.విశాఖపట్నంలోని పోర్టు స్టేడియంలో జరిగిన ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్, మూడు సార్లు ఛాంపియన్ పట్నా పైరేట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 39-36 తేడాతో విజయం సాధించింది.జైపూర్ జట్టు తరపున యువ రైడర్ నితిన్ కుమార్ ధంకర్ అద్భుతంగా రాణించి 13 పాయింట్లతో మ్యాచ్ స్టార్‌గా నిలిచాడు. అతనికి తోడుగా, తన పీకేఎల్ అరంగేట్రం చేసిన అలీ సమాది చౌబ్‌తారాష్ కూడా 8 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభంలోనే జైపూర్ ఆధిక్యం సాధించింది. నితిన్ కుమార్ రైడింగ్‌లో పాయింట్లు సాధించగా, నితిన్ రావల్, రోనక్ సింగ్, రెజా మిర్‌బఘేరి డిఫెన్స్‌లో రాణించారు. దీంతో మొదటి పది నిమిషాల్లోనే జైపూర్ 10-8 ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెజా మిర్‌బఘేరి చేసిన ఒక కీలకమైన టాకిల్‌తో జైపూర్, పట్నా పైరేట్స్‌ను ఆలౌట్ చేసి తమ ఆధిక్యాన్ని 21-16కి పెంచుకుంది.మరోవైపు, పట్నా పైరేట్స్ తరపున కెప్టెన్ మణిందర్ సింగ్ ఒంటరి పోరాటం చేసి 15 పాయింట్లతో మెరిశాడు. అతనికి సుధాకర్ మరుతుముత్తు (9 పాయింట్లు), అయాన్ లోచ్చబ్ మద్దతునిచ్చారు. రెండో అర్ధభాగంలో మణిందర్ సింగ్ తన సూపర్-10 పూర్తి చేసి పట్నాకు ఆశలు రేపాడు. అలీ సమాది చౌబతారాష్ తన వేగం, నైపుణ్యంతో జైపూర్ ఆధిక్యాన్ని ఆరు పాయింట్ల వరకు పెంచినప్పటికీ, మణిందర్ సింగ్ రెండు పాయింట్ల రైడ్‌తో ఆధిక్యాన్ని నాలుగు పాయింట్లకు తగ్గించి మ్యాచ్‌ను మరింత ఉత్కంఠగా మార్చాడు.చివరి వరకు పట్నా జట్టు పోరాడినప్పటికీ, నితిన్ కుమార్, అలీ సమాదిల నిలకడైన ప్రదర్శనతో జైపూర్ పింక్ పాంథర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అభిమానులకు మంచి వినోదాన్ని పంచిపెట్టింది.




## సబలెంకాకు కలిసొచ్చిన అదృష్టం !

ప్రపంచ నంబర్-1, డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా ఒక్క పాయింట్ కూడా సాధించకుండానే యూఎస్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో సబలెంకా ప్రత్యర్థి మార్కెటా వొంద్రోసోవా మోకాలి గాయం కారణంగా మ్యాచ్ నుంచి వైదొలిగింది. సబలెంకా తన యూఎస్ ఓపెన్ టైటిల్‌ను నిలుపుకోవడానికి కొన్ని అడుగుల దూరంలో ఉంది. సెమీఫైనల్లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది. గత ఏడాది ఫైనల్‌లో సబలెంకా.. పెగులాను స్ట్రెయిట్ సెట్లలో ఓడించింది.గాయం కారణంగా మ్యాచ్ నుంచి తప్పుకోవడంపై మార్కెటా వొంద్రోసోవా చాలా బాధపడింది. "మోకాలి గాయం కారణంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుండి తప్పుకుంటున్నానని ప్రకటించడానికి బాధపడుతున్నాను. నేను కోర్టులోకి వెళ్లడానికి చాలా ప్రయత్నించాను, కానీ వార్మప్‌లో నా మోకాలిలో మళ్లీ నొప్పి వచ్చింది." అని ఆమె తన బాధను వ్యక్తం చేసింది. "వైద్యుడిని సంప్రదించిన తర్వాత గాయాన్ని మరింత పెంచుకునే రిస్క్ తీసుకోకూడదని నేను నిర్ణయించుకున్నాను. ఈ టోర్నమెంట్‌లో నాకు లభించిన మద్దతుకు నేను కృతజ్ఞురాలిని. ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నేను క్షమాపణలు చెబుతున్నాను. నేను న్యూయార్క్‌లో చాలా మంచి సమయం గడిపాను. వచ్చే ఏడాది తిరిగి రావడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను." అని మార్కెటా వొంద్రోసోవా తెలిపింది.అరియానా సబలెంకా తన ప్రత్యర్థి గురించి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. "నాకు మార్కెటా పట్ల చాలా బాధగా ఉంది. ఆమె చాలా బాధలను అనుభవించింది. ఆమె అద్భుతమైన టెన్నిస్ ఆడుతోంది. దీనివల్ల ఆమె ఎంత బాధపడి ఉంటుందో నాకు తెలుసు. మార్కెటా, జాగ్రత్తగా ఉండు. నువ్వు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని ఆమె రాసింది.జెస్సికా పెగులా క్వార్టర్ ఫైనల్లో బార్బోరా క్రెజిసికోవాను 6-3, 6-3 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్ 1 గంట 26 నిమిషాలు సాగింది. గత ఏడాది రన్నరప్‌గా నిలిచిన జెస్సికా పెగులా ప్రస్తుతం నాలుగో సీడ్‌లో ఉంది. 31 ఏళ్ల జెస్సికా పెగులా, ఓపెన్ ఎరాలో 30 ఏళ్ల తర్వాత తన మొదటి రెండు గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న రెండో క్రీడాకారిణిగా నిలిచింది. అంతకుముందు 2013లో ఫ్లావియా పెనెట్టా 31 ఏళ్ల వయస్సులో ఈ ఘనత సాధించింది.



## క్వార్టర్స్‌లో గెలిచాక.. డ్యాన్స్ చేసిన జొకోవిచ్..




న్యూయార్క్: యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ సెమీస్‌లో జోకోవిచ్ ఎంట్రీ ఇచ్చాడు. క్వార్టర్స్‌లో అతను 6-3, 7-5, 3-6, 6-4 స్కోరుతో టేలర్ ఫ్రిట్జ్‌పై గెలుపొందాడు. మ్యాచ్ గెలిచిన తర్వాత జోకో చిందేశాడు. కేపాప్ డెమన్ హంటర్స్ మూవీకి చెందిన హిట్ సాంగ్‌పై అతను స్టెప్పులేశాడు. ఆ డ్యాన్స్ తన కూతురు తారా వద్ద నేర్చుకున్నట్లు అతను చెప్పాడు. తారాకు 8 ఏళ్లు నిండాయి. కూతురి బర్త్‌డే నేపథ్యంలో ఆ సంతోషాన్ని పంచుకున్నాడు.ఆర్థర్ ఆషే స్టేడియంలో మ్యాచ్ నెగ్గానే కూతురికి ఇష్టమైన పాటపై డ్యాన్స్ చేశాడు. తన డ్యాన్స్ చూసిన తర్వాత తారా తనకు రేటింగ్ ఇవ్వనున్నట్లు జోకో తెలిపాడు. ఇంటి వద్ద రకరకాలుగా డ్యాన్స్ చేస్తుంటామని, దానిలో ఇదో రకం స్టెప్పు అని అతను పేర్కొన్నాడు. తెల్లవారుజామున నిద్రలేచక తన కూతురు నవ్వుకుంటుందేమో అని అతను చెప్పాడు.సోనీ పిక్చర్స్-నెట్‌ఫ్లిక్స్ మూవీలో వచ్చే కేపాప్ డీమన్ హంటర్స్ చూసి డ్యాన్స్ నేర్చుకున్నట్లు చెప్పాడు.

## యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌లోకి యుకి భాంబ్రి




న్యూయార్క్: భారత టెన్నిస్ ప్లేయర్ యుకి భాంబ్రి తొలిసారి గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో క్వార్టర్స్ మ్యాచ్‌లోకి ప్రవేశించాడు. యూఎస్ ఓపెన్ డబుల్స్ మ్యాచ్‌లో యుకి భాంబ్రి, తన భాగస్వామి మైఖేల్ వీనస్‌తో కలిసి మూడవ రౌండ్ మ్యాచ్‌లో గెలుపొందారు. జర్మనీ జోడి, నాలుగవ సీడ్ జంట కెవిన్ క్రావిట్జ్, టిమ్ పుట్జ్‌పై 6-4, 6-4 స్కోరుతో యుకి భాంబ్రి జోడి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను గంటా 23 నిమిషాల్లో ముగించారు. క్వార్టర్స్‌లో ఇండియన్ ప్లేయర్ జోడి .. క్రొయేషియాకు చెందిన నికోలా మెక్‌టిక్, అమెరికన్ ప్లేయర్ రాజీవ్ రామ్‌తో తలపడనున్నారు. 33 ఏళ్ల యుకీ భాంబ్రి గతంలో గ్రాండ్‌స్లాట్ టోర్నీల్లో ఎప్పుడూ ఫస్ట్ రౌండ్ దాటి వెళ్లలేదు. ఈ యేడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌లో అతను మూడవ రౌండ్ వరకు వెళ్లాడు.

## తిలక్ వద్దు.. అతన్ని మూడో స్థానంలో ఆడించండి!



ఆసియా కప్ 2025 టోర్నీ ప్రారంభానికి ముందు టీమిండియా మేనేజ్‌మెంట్‌కు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ కీలక సలహా ఇచ్చాడు. సంజూ శాంసన్‌ను మూడో స్థానంలో ఆడించాలని సూచించాడు. వరల్డ్ నెంబర్ 2 బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ ఉన్నప్పటికీ సంజూ శాంసన్ బెస్ట్ ఆప్షన్ అని అభిప్రాయపడ్డాడు. ఇన్నాళ్లు ఓపెనర్‌గా ఆడిన సంజూ శాంసన్‌కు శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో తుది జట్టులో చోటుపై సందేహం నెలకొంది. మరోవైపు కేరళ ప్రీమియర్ లీగ్‌లో సంజూ శాంసన్ దుమ్మురేపుతున్నాడు. తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. సంజూ శాంసన్‌ను మూడో స్థానంలో ఆడించడమే ఉత్తమమని చెప్పాడు.'అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆసియా కప్ 2025లో ఓపెనింగ్ చేయాలి. మూడో స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు యువ ప్లేయర్ తిలక్ వర్మ కొంతకాలం వేచి చూడాలి. ఫస్ట్ డౌన్‌లో సంజూ శాంసన్‌ను ఆడించడమే ఉత్తమం. అతని అనుభవం ఇన్నింగ్స్ నిర్మాణంలో అక్కరకొస్తుంది. ఐపీఎల్‌లోనూ సంజూ శాంసన్ వన్‌డౌన్‌లో ఆడుతున్నాడు. ప్రపంచకప్ కూడా ఎంతో దూరం లేదు. 6 నెలల్లోనే రానుంది. ఇప్పట్నుంచే జట్టును సన్నద్ధం చేయాల్సి ఉంది. ఐపీఎల్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టగలిగే టాప్ 10 బ్యాటర్లలో సంజూ ఉంటాడు.రషీద్ ఖాన్ వంటి మిస్టరీ స్పిన్నర్‌ను ఎదుర్కోవాలంటే సంజూ శాంసన్ తుది జట్టులో ఉండటం కీలకం. ఆసియా కప్ 2025కు ఎంపిక చేసిన భారత జట్టులో సంజూ శాంసనే సీనియర్. 2015లో అరంగేట్రం చేసిన అతను గత టీ20 ప్రపంచకప్‌లోనూ సభ్యుడుగా కొనసాగాడు. అతనికి ఎప్పుడు అవకాశం వచ్చినా నిరూపించుకొనేందుకు సిద్ధంగా ఉంటాడు. తాజాగా కేరళ క్రికెట్‌లోనూ చెలరేగుతున్నాడు.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. సంజూ తరహాలోనే ఫస్ట్ డౌన్‌లో తిలక్ వర్మ కూడా అద్భుత ప్రదర్శన కనబర్చాడు. మరి టీమిండియా మేనేజ్‌మెంట్ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## అంబటి రాయుడి కోసం మాట్లాడి తప్పుచేశా: రాబిన్ ఊతప్ప

టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడి గురించి మాట్లాడి తప్పు చేశానని రాబిన్ ఊతప్ప అన్నాడు. రాయుడి గురించి మాట్లాడితే టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రిలేషన్ దెబ్బతిన్నదని చెప్పాడు. విరాట్ కోహ్లీపై బహిరంగ విమర్శలు చేసే ముందు అతనితో మాట్లాడి ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. 2019 వన్డే ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆఖరి నిమిషంలో అంబటి రాయుడిని జట్టు నుంచి తప్పించి విజయ్ శంకర్‌ను తీసుకోవడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నిర్ణయంపై అంబటి రాయుడు బహిరంగంగానే విమర్శలు గుప్పించాడు. రాబిన్ ఊతప్ప సైతం జట్టు ఎంపికను తప్పుబడుతూ అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీపై ఘాటు వ్యాఖ్యలు చేశాడు.అయితే అలా బహిరంగంగా విమర్శించే ముందు కోహ్లీతో మాట్లాడి ఉంటే బాగుండేదని తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఊతప్ప చెప్పాడు. 'విరాట్ కోహ్లీ గురించి ఆ రోజు నేను చేసిన వ్యాఖ్యలు నిజమని నమ్మినప్పటికీ.. అలా మాట్లాడే ముందు వ్యక్తిగతంగా అతనితో మాట్లాడాల్సింది. ఆ వ్యాఖ్యల తర్వాత కోహ్లీతో నా రిలేషన్ దెబ్బతిన్నది. నేను ఏది నమ్మానో అదే అతనితో చెప్పాల్సింది. ఎప్పుడూ కూడా కోహ్లీతో నాకు ఎదురైన అనుభవాల గురించి మాట్లాడలేదు.నా అత్యంత సన్నిహితుడైన స్నేహితుడికి (అంబటి రాయుడు) అతని నాయకత్వంలో ఎదురైన అనుభవం గురించే చెప్పాను. అతని నాయకత్వాన్నితప్పుబట్టలేదు. నాయకత్వ శైలిని మాత్రమే ఉద్దేశించి అన్నాను. ప్రతి ఒక్కరికీ వారి సొంత నాయకత్వ శైలి, అభిప్రాయాలు ఉంటాయి. ఒకే క్రీడా రంగంలో ఉన్నప్పుడు ఒకరినొకరు గౌరవించుకోవాలనే సున్నితమైన విషయాన్ని నేను ఆ ఘటన ద్వారా నేర్చుకున్నాను." అని రాబిన్ ఊతప్ప చెప్పుకొచ్చాడు.విరాట్ కోహ్లీకి నచ్చకపోతే ఎంత పెద్ద ఆటగాడినైనా పక్కనపెట్టెస్తాడని అప్పట్లో రాబిన్ ఊతప్ప విమర్శలు గుప్పించాడు. అందుకు అంబటి రాయుడే సరైన ఉదాహరణ అని చెప్పుకొచ్చాడు. ప్రపంచకప్ కోసం జెర్సీలు, కిట్ బ్యాట్ సిద్ధం చేసుకున్న తర్వాత ఆఖరి నిమిషంలో తప్పించడం సమంజసం కాదని విమర్శించాడు. యువరాజ్ సింగ్ విషయంలోనూ ఇలానే చేశాడని, ఫిట్‌నెస్ టెస్ట్‌లతో ఇబ్బంది పెట్టాడని అప్పట్లో రాబిన్ ఊతప్ప విమర్శలు గుప్పించాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.




# బార్లీ నీళ్ళతో అద్భుతమైన ప్రయోజనాలు- బీపీ, షుగర్ కంట్రోల్..!!



బార్లీ నీళ్లు. ఈ నీళ్లను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో అనేక పోషకాలు, ఔషధ విలువలు ఉంటాయి. ఇవి పలు వ్యాధులను నయం చేస్తాయి. గుప్పెడు బార్లీ గింజలను తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా చేస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. దీంతో పాటుగా అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. బార్లీ నీటితో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి. అతిగా ఆహారం తింటున్ నవారు బార్లీ నీళ్లను రోజూ తాగుతుంటే ఫలితం ఉంటుంది. బార్లీ గింజల్లో ఉండే బీటా గ్లూకాన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బార్లీ నీటిలో అద్భుతమైన డిటాక్సిఫయింగ్ గుణాలు ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. బార్లీ గింజల నీళ్లను రోజూ తాగుతుంటే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని చెబుతున్నారు. ఇక, బార్లీ గింజల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా అనేక రకాల బి విటవిఎన్లతోపాటు ఐరన్, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు మెటబాలిజం మెరుగు పడేలా చేస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బార్లీ నీళు సహజసిద్ధమైన రిఫ్రెషింగ్ డ్రింక్‌లా కూడా పనిచేస్తాయి. దీని ద్వారా శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. బార్లీ గింజలను మరిగించే ముందు నీటితో శుభ్రంగా కడగాలి. అర కప్పు గింజలకు 4 లేదా 5 కప్పుల నీళ్లను పోయాలి. స్టవ్‌ను సిమ్‌లో ఉంచి 10 నుంచి 15 నిమిషాల పాటు మరిగించాలి. దీంతో నీళ్లు రెడీ అవుతాయి. ఈ నీళ్లను వడకట్టిన తరువాత గోరు వెచ్చగా ఉండగానే రుచి కోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. ఇలా బార్లీ నీటితో అనేక లాభాలను పొందవచ్చు.

# అరటి తొక్కే కదా అని పారేస్తున్నారా..? ఈ ప్రయోజనాలు మిస్? అయినట్లే..!






అరటిపండులో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే అందరూ అరటిపండును తిని తొక్కను పడేస్తుంటారు. కానీ అరటి తొక్క వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? దంతాలు తెల్లగా.. పండిన అరటి తొక్కలో పొటాషియం, మాంగనీస్, మెగ్నీషియం ఉంటాయి. ఇవి మీ దంతాలపై ఉన్న పసుపు మరకలను తొలగిస్తాయి. దాంతో పళ్లను ప్రకాశవంతంగా, తెల్లగా మార్చడంలో సహాయపడతాయి. అరటిపండు తొక్క లోపలి భాగాన్ని మీ దంతాల పై సన్నని పేస్ట్ ఏర్పడే వరకు రుద్దండి. ఆ తర్వాత టూత్ బ్రష్ ను తీసుకుని ఆ పేస్ట్ ను రుద్దండి. అలా ప్రతిరోజు రెండు వారాలపాటు చేయండి.' క్యాన్సర్ మాయం అరటిపండు తొక్కల్లో పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ కారక ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని కాపాడడంలో చాలా బాగా సహాయపడతాయని వివరిస్తున్నారు. అంతేకాక ఈ తొక్కలను ఎక్కువగా తీసుకోవడం వల్ల యాంటీ ఆక్సిడెంట్ స్థాయిలు పెరిగి క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అరటి పండ్లలో ఉన్న విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా, తేమగా మార్చడంలో సాయపడతాయి. అలాగే ఇవి అకాల వృద్ధాప్య సంకేతాలను కూడా నివారిస్తాయి. ఇక అరటి తొక్కలు.. కంటి కింద ఉబ్బడం, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. తొక్కను చిన్న ముక్కలుగా కట్ చేసి.. వాటిని కంటి కింద 15 నిమిషాలు ఉంచండి. అనంతరం తేలికపాటి క్లెన్సర్ తో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ' అరటి తొక్కలతో కొలెస్ట్రాల్?ను కూడా తగ్గించవచ్చు. అరటి తొక్కలో కరిగే, కరగని ఫైబర్?లను ఉంటాయి. వీటితో పాటు అరటిలోని పోషకాలు కొలెస్ట్రాల్?ను తగ్గించడంలో చాలా బాగా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. అలాగే అరటి తొక్కలను సహజంగా బూట్ల పాలిషింగ్ కోసం ఉపయోగించవచ్చు. వెండి ఆభరణాలను పాలిష్ చేయడానికి వినియోగించుకోవచ్చు. అలాగే అరటి తొక్క లోపలి భాగాన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల మంటను తగ్గించి, చికాకుగా ఉన్న చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తుందట. అంతేకాదు చర్మంపై ఉన్న ముడతలను తగ్గించి యవ్వనంగా కనిపించేలా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# బియ్యంపిండి, బెల్లం, పాలతో సూపర్ టేస్టీ స్వీట్.. ఈజీగా ఇలా చేసుకోండి!

చాలామంది స్వీట్లు తినడం ఇష్టపడతారు. స్వీట్ తినాలంటే బయట స్వీట్ షాప్ నుంచి తెచ్చుకోవలసిన అవసరం లేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే మనం రకరకాల స్వీట్లు తయారు చేసుకొని తినవచ్చు. పంచదారకు బదులుగా బెల్లాన్ని ఉపయోగించి ఆరోగ్యకరమైన సీట్లను కూడా తయారు చేసుకోవచ్చు. ఈరోజు మనం బియ్యం పిండి, బెల్లం, పాలు, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ ఉపయోగించి చేసే ఒక సూపర్ స్వీట్ రెసిపీ ని తెలుసుకుందాం. ఈ స్వీట్ తయారీ కి కావలసిన పదార్థాలు బియ్యం పిండి ఒక కప్పు తురిమిన బెల్లం ఒక కప్పు పాలు రెండు కప్పులు నీళ్లు అర కప్పు నెయ్యి ఆరేడు స్పూన్లు జీడిపప్పు 20 బాదంపప్పు 10 యాలుకల పొడి కొద్దిగా తయారీ విధానాన్ని చూద్దాం ముందుగా స్టవ్ ఆన్ చేసి స్టవ్ మీద కడాయి పెట్టుకుని తురిమిన కప్పు బెల్లాన్ని అరకప్పు నీళ్లు పోసి బాగా కరిగించాలి. బెల్లం చిక్కటి పాకం రానవసరం లేదు. బెల్లం మొత్తం కరిగిపోయి చేతి వేళ్లకు అంటుకునేలా చిక్క పడితే చాలు. ఆ తర్వాత బెల్లం లేత పాకాన్ని పక్కన పెట్టుకొని, స్టవ్ మీద పాన్ పెట్టి కప్పు బియ్యం పిండి తీసుకుని వేయించుకోవాలి. మీడియం ఫ్లేమ్ లో నిదానంగా వేయించుకోవాలి. చిన్న మంట మీదే దీనిని తయారు చేసుకోవాలి బియ్యం పిండి నాలుగైదు నిమిషాల పాటు వేగిన తర్వాత మూడు స్పూన్ల నెయ్యి వేసి మరో మూడు నిమిషాల పాటు సన్నని మంటపైన దానిని ఫ్రై చేసుకోవాలి. ఇప్పుడు అందులో రెండు కప్పుల కాచి చల్లార్చిన పాలు నిదానంగా పోస్తూ కలుపుతూ ఉడికించుకోవాలి అలా ఉడుకుతూ ఉన్న బియ్యం పిండిలో లేతగా పట్టుకున్న బెల్లం పాకాన్ని పోయాలి. బాగా కలుపుతూ దగ్గరకు వచ్చేలా ఉడికించుకోవాలి. మధ్య మధ్యలో ఒక చెంచా నెయ్యి వేస్తూ కలుపుకుంటూ ఉండాలి. ఇందులో పెట్టుకునే యాలుకల పొడిని కలుపుకోవాలి. పాన్ నుండి పిండి మిశ్రమం విడి పడేదాకా కలుపుకుని ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. ఒక పాన్లో జీడిపప్పు, బాదంపప్పు నెయ్యిలో వేయించుకోవాలి. వేయించిన జీడిపప్పు, బాదంపప్పును మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా మిక్సీ చేసుకోవాలి. కొబ్బరి పొడిలో డిప్ చేసి స్టోర్ చేసుకోవటమే ఆపై ఒక ప్లేట్లో నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని పోసి, దాంట్లో దంచి పెట్టుకున్న బాదంపప్పు, జీడిపప్పును వేసి ఇష్టమైన షేప్ లో కట్ చేసుకుని కొబ్బరి పొడిలో డిప్ చేసి బాక్స్ లో స్టోర్ చేసుకుంటే రుచికరమైన స్వీట్ రెడీ అయినట్టే. చాలా సింపుల్ గా చేసుకోగలిగే ఈ స్వీట్ రుచి అద్భుతంగా ఉంటుంది.



# బియ్యంతో బోలెడు ప్రయోజనాలు... ఇలా కూడా వాడొచ్చు!



మనం బియ్యాన్ని నిత్యం ఉపయోగిస్తూ ఉంటాం. బియ్యంతో అన్నం వండుకోవడం మాత్రమే కాకుండా, పిండి వంటలు కూడా చేస్తూ ఉంటాం. అయితే బియ్యంతో ఇంకా ఏం చేయొచ్చు? బియ్యాన్ని ఎన్ని రకాలుగా ఉపయోగించవచ్చు? ఇది మనకు ఎటువంటి ప్రయోజనాలను చేకూరుస్తుంది? వంటి వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. బియ్యంతో ఈ ప్రయోజనాలు బియ్యం మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. బియ్యాన్ని పిండి చేసి ఆ బియ్యం పిండిలో కొంచెం పాలు, తేనె కలిపి ముఖానికి అప్లై చేస్తే స్కిన్ వైటనింగ్ అవుతుంది. రిఫ్రిజిరేటర్లు, కిచెన్ కప్ బోర్డులు అప్పుడప్పుడు దుర్వాసన వెదజల్లుతూ ఉంటాయి. అటువంటప్పుడు ఒక చిన్న గిన్నెలో బియ్యాన్ని పోసి ఆ బియ్యం గిన్నెను కప్ బోర్డ్ లు, ఫ్రిజ్ లలో ఒక మూలన పెడితే ఆ వాసనను బియ్యం పీల్చేసుకుంటుంది. బియ్యంతో ఇలా కూడా చెయ్యొచ్చు సాధారణంగా మనం డబ్బాలలో నిలువ ఉంచే ఉప్పుకి తడి తగిలితే గట్టిపడుతుంది. గడ్డలుగా మారుతుంది. అలాంటప్పుడు ఉప్పులో కొన్ని బియ్యం గింజలు వేస్తే ఉప్పు గడ్డలు కట్టకుండా ఉంటుంది. అందులో ఉన్న తేమదనాన్ని బియ్యం లాగేస్తుంది.మన మొబైల్ ఫోన్లు, రిమోట్ వంటివి అప్పుడప్పుడు చేతిలోనుంచి జారిపోయి పొరపాటున నీళ్లలో పడుతూ ఉంటాయి. అటువంటి వాటిని బియ్యంలో కప్పి రెండు గంటల పాటు ఉంచితే బియ్యం వాటిలో ఉండే తడిని బియ్యం పీల్చేస్తుంది. బియ్యం మాత్రమే కాదు బియ్యం కడిగిన నీళ్ళు ఉపయోగకరమే చాలామంది సీతాఫలాలు, మామిడి వంటి పండ్లు త్వరగా పక్వానికి రావడానికి బియ్యం నిల్వచేసే డబ్బాలలో బియ్యంతో కప్పి ఉంచుతారు. అప్పుడు అవి సహజంగా త్వరగా పక్వానికి వస్తాయి. ఇక బియ్యం కడిగిన నీళ్లను కూరగాయలు, పండ్లు శుభ్రం చేయడానికి వాడవచ్చు. బియ్యం కడిగిన నీళ్లలో పండ్లను, కూరగాయలను 15 నిమిషాల పాటు ఉంచి శుభ్రం చేస్తే, పంట పొలాలలో ఉన్నప్పుడు వాటిపై పిచికారీ చేసిన పురుగుమందుల ప్రభావం పూర్తిగా పోతుంది. అయితే ఇలా ట్రై చెయ్యండి! బియ్యం కడిగిన నీళ్ళలో బోలెడు పోషకాలు బియ్యం కడిగిన నీళ్లు, ముఖానికి, జుట్టుకి, పాదాలకు, గోళ్ళ సంరక్షణకు వివిధ రకాలుగా ఉపయోగించుకోవచ్చు. బియ్యం కడిగిన నీటిని మొక్కలకు పోస్తే అందులో ఉండే పోషకాలు మొక్కలను చీడపీడల నుంచి, తెగుళ్ల నుంచి రక్షిస్తాయి. ఇలా బియ్యం మనకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది.


# ఈ లక్షణాలు ఉంటే- దానిమ్మ జోలికి అస్సలు వెళ్లొద్దు

పోషకాల గని.. దానిమ్మ. ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి. సాధారణంగా రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియ, రక్తపోటు నియంత్రణ, మెదడు ఆరోగ్యం, లైంగిక సమస్యలు వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇది అందిస్తుంది. ఈ కారణంగా, పిల్లల నుండి వృద్ధుల వరకు ఎవరైనా దానిమ్మను మితంగా తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తారు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తినే ముందు జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఎలర్జీ సమస్యలు ఉన్నవారు: దానిమ్మలో ఉండే కొన్ని ప్రొటీన్లకు శరీరం అతిగా స్పందించడం వల్ల ఎలర్జీ సమస్యలు ఉన్నవారు దీన్ని అస్సలు తినకూడదు. ఇది ఎలర్జీని పెంచి, చర్మంపై ఎరుపు దద్దుర్లు, దురద, వాపు వంటివి కలిగిస్తుంది. పీచు లేదా ఆపిల్ వంటి పండ్లకు ఇప్పటికే ఎలర్జీ ఉన్నవారికి దానిమ్మ వల్ల ఎలర్జీ వచ్చే అవకాశం ఎక్కువ. దానిమ్మ తిన్న తర్వాత ఎలర్జీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లో- బీపీ: దానిమ్మలోని శీతల ప్రభావం రక్త ప్రసరణను నెమ్మదిస్తుంది. ఇది రక్తపోటును మరింత తగ్గించవచ్చు. లో- బీపీ సమస్యతో బాధపడుతున్నవారు దానిమ్మ తినకుండా ఉండటం మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు: గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడేవారికి దానిమ్మ హానికరం కావచ్చు. దీని శీతల స్వభావం ఆహారం కావడం వల్ల సరిగా జీర్ణం కాకుండా నిరోధిస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. జలుబు, దగ్గు సమస్యలు ఉన్నవారు: దానిమ్మ శీతల స్వభావం కారణంగా, జలుబు, దగ్గు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. ఇది జలుబు, దగ్గును పెంచడమే కాకుండా ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. శస్త్రచికిత్సకు ముందు: వైద్యులు శస్త్రచికిత్సకు కనీసం రెండు వారాల ముందు దానిమ్మ తినకుండా ఉండమని సిఫార్సు చేస్తారు. దానిమ్మ రక్తం గడ్డకట్టే ప్రక్రియను ప్రభావితం చేయవచ్చు. శస్త్రచికిత్స సమయంలో అధిక రక్తస్రావానికి దారితీస్తుంది.దానిమ్మలో జీర్ణక్రియకు మంచి ఫైబర్ ఉన్నప్పటికీ, కడుపు సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తినడం మానుకోవాలి. దానిమ్మలోని టానిన్లు కడుపు నొప్పి, గ్యాస్, ఉబ్బరం లేదా డయేరియా వంటి సమస్యలను కలిగిస్తాయి. దానిమ్మను ఎప్పుడు తినవచ్చు? జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ “”భారత్ పై ఆంక్షలు, టారిఫ్ లు విధించండి”.. ఆ 27 దేశాలపై ట్రంప్ ఒత్తిడి” ఉదయం పూట దానిమ్మ తినడం చాలా ప్రయోజనకరం. దీన్ని అల్పాహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి, రోజంతా ఎనర్జీతో ఉండవచ్చు.



# తమిళనాడు ఫేమస్ “ఖుష్బూ ఇడ్లీ”.. ఇలా చేయండి.. ఒక్కసారి తింటే వదిలిపెట్టరు..!

సాధారణంగా ఇడ్లీ టిఫిన్ ను చాలా మంది ఇష్టపడతారు. ముఖ్యంగా పెద్దలు ఈ టిఫిన్ ను ఇష్టంగా తింటారు. ఆయిల్ లేకుండా చేయడంతోపాటు త్వరగా జీర్ణం అవుతుందని ఇడ్లీ తింటుంటారు. మరికొందరు ఆయిల్ ఫుడ్ ఇష్టం లేని వారు కూడా ఇడ్లీని బెస్ట్ ఆప్షన్ గా తీసుకుంటారు. ఇంకా పలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడేవారికి వైద్యులు మొదటగా సూచించే టిఫిన్ ఇడ్లీనే. అయితే ఎప్పుడూ రొటీన్ గా ఇడ్లీని తిని బోర్ కొట్టిందా.. అయితే తమిళనాడు ఫేమస్ “ఖుష్బూ ఇడ్లీ” ని ఓసారి ట్రై చేయండి.. తమిళనాడులో హీరోయిన్ ఖుష్బూకు ఫుల్ ఫ్యాన్ బేస్ ఉంది. అక్కడ ఏకంగా ఆమె కోసం గుడి కూడా కట్టేశారంటే అర్థం చేసుకోవచ్చు. అయితే, తమిళనాడులో నటి ఖుష్బూతో పాటు ఖుష్బూ ఇడ్లీ కూడా అంతే ఫేమస్ అని చెబుతుంటారు. మెత్తగా, తెల్లగా ఉండే ఈ ఇడ్లీని సాంబార్ తో కలిపి తింటే అద్భుతంగా ఉంటుందని అంటున్నారు. మనం ఇంట్లో ఎప్పుడూ చేసుకునేలా కాకుండా వెరైటీగా ఖుష్బూ ఇడ్లీ ట్రై చేసేయండి. అందులోకి కావాల్సిన పదార్థాలపై ఓ లుక్కేయండి.. అర కప్పు మినపప్పు, రెండు కప్పుల ఇడ్లీ బియ్యం, పావు కప్పు సగ్గుబియ్యం, రుచికి సరిపడా ఉప్పుతో ఈ ఇడ్లీ చేసుకోవచ్చు. తయారీ విధానం చూస్తే.. ముందుగా బియ్యం తీసుకుని శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. ఆ తర్వాత మినపప్పు, సగ్గుబియ్యం కూడా కడిగి పక్కకు పెట్టుకోవాలి. ఆ తర్వాత ఇవి మునిగేంత వరకు నీళ్లు పోసి మూత పెట్టి 8 గంటల పాటు నానబెట్టాలి.' ఆ తర్వాత వీటిలోని నీటిని తీసేయాలి. తాజా నీటితో కడిగి మిక్సీలో వేసి గ్రైండింగ్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ పిండిని బాగా కలిపి మూత పెట్టి రాత్రంతా పులియబెట్టుకోవాలి. ఆ తర్వాతి రోజు మూత తీసి ఉప్పు వేసి కలపాలి. ఆ తర్వాత స్టవ్ ఆన్ చేసి ఈ పిండిని ఇడ్లీ పాత్రలో వేసుకుని ఉడకబెట్టుకోవాలి. టేస్టీ ఖుష్బూ ఇడ్లీ రెడీ అయిపోతుంది.




# శ్రీలీల బాలీవుడ్ గుట్టు విప్పిందిలా!



టాలీవుడ్ డాల్ శ్రీలీల తెలుగు సినిమాల్ని కాదని బాలీవుడ్ చిత్రాల్ని లాక్ చేయడంతో అమ్మడిపై వ్యతిరే కత వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. అఖిల్ 'లెనిన్' చిత్రం నుంచి తప్పుకోవడం సహా మరో రెండు సినిమాల విషయంలో శ్రీలీల తీరుపై కాస్త అసంతృప్తి వ్యక్తమవుతోంది. తెలుగు అమ్మాయి తెలుగు కథల్నే రిజెక్ట్ చేయడం ఏంటనే ప్రశ్న ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా వీటిపై శ్రీలీల వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది. పాత్రల ఎంపిక విషయంలో తనకు భాషతో సంబంధం లేదంది. హాలీవుడ్ నటి వధువు గెటప్ ఈ మధ్య కాలంలో విన్న బాలీవుడ్ కథలు తన వాస్తవ జీవితానికి దగ్గరగా ఉన్నాయని పేర్కొంది. అలాగే తన జీవితానికి ఆ పాత్రలు కనెక్టింగ్ గా అనిపించినట్లు అభిప్రాయపడింది. ఇప్పటి వరకూ పోషించిన పాత్రలు తన వ్యక్తి త్వానికి పూర్తి భిన్నంగానే ఉన్నాయంది. పాత్ర ఎలాంటిదైనా వ్యక్తిగత జీవితాన్ని ప్రతిబింబించే పాత్రల్లో నటిస్తే ఆ మజా వేరుగా ఉంటుందంది. ఏ పాత్రలోనైనా నటించడానికి బధులు జీవించినప్పుడే నిజాయితీగా పని చేసినట్లు అనిపిస్తుదని అభిప్రాయపడింది. 'ఆషీకీ 3' తో అమ్మడు బాలీవుడ్ లో లాంచ్ అవుతోంది. అందులో కార్తీక్ ఆర్యన్ కి జోడీగా నటిస్తోంది. 'ఆషీకీ' ఓ రొమాంటిక్ మ్యూజికల్ లవ్ స్టోరీ. ఈ ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ అయిన రెండు చిత్రాలు భారీ విజయం సాధించాయి. హీరో-హీరోయిన్ మధ్య రొమాన్స్ సినిమాకు హైలైట్ గా నిలుస్తుంది. 'ఆషీకీ 3' లోనూ లెక్కకు మించి రొమాంటిక్ సన్నివేశాలున్నాయనే ప్రచా రం ఇప్పటికే జోరుగా సాగుతోంది. ఇంత వరకూ శ్రీలీల రొమాంటిక్ చిత్రాలు చేసింది లేదు. తెలుగులో ఆ తరహా ఛాన్సులు తనకు రాలేదు. శ్రీలీల వ్యాఖ్యల్ని బట్టి ఈ జానర్ చిత్రాలంటే అమితాసక్తి చూపిస్తోందని తెలుస్తోంది.



# పింక్ అవుట్ ఫిట్ లో మెస్మరైజ్ చేస్తున్న బాలయ్య బ్యూటీ!



ప్రస్తుతం సినీ సెలబ్రిటీలు ఎక్కువగా సోషల్ మీడియాను ఫాలో అవుతున్నారు. అందులో భాగంగానే అకేషన్ ఏదైనా సరే అందుకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఇంకొంతమంది ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి గ్లామర్ ఫోటోలను షేర్ చేయడమే కాకుండా.. చిత్రవిచిత్రమైన దుస్తులు ధరిస్తూ అలరిస్తున్నారు. ఇంకొంతమంది అందాలు ఆరబోసేలా ఫోటోలు షేర్ చేస్తే.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపించి అబ్బురపరుస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి బాలయ్య బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ కూడా వచ్చి చేరింది. ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను ఈ ముద్దుగుమ్మ షేర్ చేసుకుంది. అందులో తన అవుట్ ఫిట్ తో అందరినీ ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. హాలీవుడ్ నటి వధువు గెటప్ అసలు విషయంలోకి వెళ్తే.. ప్రముఖ నటి, మోడల్ అంజనా బోధ్రా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా సెట్ ను ప్రగ్యా జైశ్వాల్ ధరించింది. ముఖ్యంగా పెళ్లికి , పండుగలకు ప్రత్యేకంగా దుస్తులు డిజైన్ చేయడంలో ప్రసిద్ధి చెందిన అంజనా తాజాగా ప్రగ్యా జైశ్వాల్ కోసం.. పింక్ కలర్ పట్టు వస్త్రంపై క్లిష్టమైన ఎంబ్రాయిడరీ, మిర్రర్ వర్క్ తో డిజైన్ చేసిన లెహంగాను రూపొందించింది. ఇది ధరించిన ప్రగ్యా జైశ్వాల్ తన అందాన్ని దుస్తులతో మరింత రెట్టింపు చేసుకుందని చెప్పవచ్చు. పింక్ కలర్ లెహంగా ఈమె మేనిఛాయను మరింత మెరిసేలా చేస్తూ.. చూపరులను కూడా ఆకట్టుకుంది. ప్రస్తుతం ప్రగ్యా జైశ్వాల్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అభిమానులను మరింత అలరిస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ప్రగ్యా జైశ్వాల్ కెరియర్ విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణె లోని సింబయాసిస్ లా స్కూల్ లో తన విద్యను పూర్తి చేసింది. అక్కడ చదువుకునే సమయంలోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని సక్సెస్ సాధించిన ఈమె.. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం కూడా లభించింది. మోడల్ గా కెరియర్ ను మొదలుపెట్టిన ఈమె ఫెమినా మిస్స్ ఇండియా 2018 పోటీలలో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డాన్సింగ్ క్వీన్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ వంటి టైటిల్స్ ను దక్కించుకుంది. అలాగే రిలయన్స్ డిజిటల్, ఎఫ్బిబి, మిలీనియమ్ హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్ వంటి పాపులర్ బ్రాండ్లకు అంబాసిడర్ గా కూడా వ్యవహరించింది.

# ఘాటీతో క్రిష్ సొసైటీని మార్చేస్తాడా?




టాలీవుడ్ క్వీన్, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో తెరకెక్కిన మోస్ట్ అవెయిటెడ్ యాక్షన్ డ్రామా మూవీ ఘాటీ. విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా నటించిన ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించిన ఘాటీ సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. స్వీటీ రాకపోవడంతో భారమంతా టీమ్ మీదే లీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. అనుష్క ప్రమోషన్స్ కు రాకపోవడంతో ఆ భారమంతా దర్శకనిర్మాతలు, ఇతర క్యాస్ట్ పై పడటంతో అందరూ ఆ పనుల్లో బిజీగా ఉన్నారు. ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న డైరెక్టర్ క్రిష్ ఘాటీ గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడిస్తూ సినిమాను వార్తల్లో నిలుపుతున్నారు. హాలీవుడ్ నటి వధువు గెటప్ గంజాయి స్మగ్లింగ్ పై ఘాటీ సమాజం ఎదుర్కొంటున్న ఓ పెద్ద సమస్యను ఘాటీలో చూపించామని, గంజాయి స్మగ్లింగ్ ఇప్పుడు స్కూల్స్ కు కూడా చేరుకుందని, ఈ గంజాయి స్మగ్లింగ్ రవాణా చాలా పెద్దదని, ఈ సబ్జెక్టును హీరో యాంగిల్ నుంచి కాకుండా హీరోయిన్ యాంగిల్ నుంచి చూపిస్తే ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అవుతుందనిపించిందని, ఈ డెసిషన్ ఎందుకు తీసుకున్నానో సినిమా చూశాక ప్రతీ ఒక్కరికీ అర్థమవుతుందని డైరెక్టర్ క్రిష్ చెప్పారు. సరోజ క్యారెక్టర్ ను కంటిన్యూ చేద్దామనుకున్నా ఘాటీ స్టోరీ లైన్ మైండ్ లో పుట్టినప్పట నుంచి దాన్ని అనుష్క తోనే చేయాలనుకున్నానని, వేదం తర్వాత మరో సినిమా చేయాలని ఇద్దరం అనుకున్నామనీ, వేదంలోని సరోజ క్యారెక్టర్ ను కంటిన్యూ చేయాలని కూడా అనుకున్నాననీ కానీ స్టోరీ ఆర్గానిక్ గా ఉండాలని వెయిట్ చేశానని, ఆ టైమ్ లోనే ఘాటీ ఆలోచన వచ్చిందని, సినిమాలో శీలావతి క్యారెక్టర్ కు అనుష్క యాటిట్యూడ్, గ్రేస్, బాడీ లాంగ్వేజ్ పర్ఫెక్ట్ గా సూటయ్యాయని క్రిష్ చెప్పారు.

# లోకేశ్ నిర్ణయంతో ఆ హీరో ఫ్యాన్స్ హర్ట్

టాలీవుడ్ స్టార్ హీరో కార్తి ఖైదీ 2 సినిమా కోసం తమిళ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తొలి పార్ట్ భారీ స్థాయిలో విజయం సాధించిన తర్వాత.. వాళ్లతోపాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఈ సినిమా కోసం ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఈ సినిమా అనేక కారణాల వల్ల ఆలస్యం అవుతూ వస్తుంది. ఇప్పటిదాకా అధికారికంగా ఎలాంటి అప్డేట్ లేదు. తాజాగా ఈ సినిమా సంగీతానికి సంబంధించి కొత్త ట్విస్ట్ వచ్చింది. 2019లో విడుదలైన ఖైదీ సినిమా డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ యూనివర్స్ లో తొలి సినిమా. మొదటి సినిమానే దర్శకుడు లోకేశ్ కనగరాజ్ కు అతిపెద్ద బ్రేక్ ఇచ్చింది. ఈ సినిమా విజయంలో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా కీలక పాత్ర పోషించింది. ప్రముఖ సంగీత దర్శకుడు సామ్ సీఎస్ ఈ సినిమాకు సంగీతం అందించారు. కానీ, ఈ సినిమా సీక్వెల్ కు లోకేశ్ కనగరాజ్.. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచంద్రన్ తో కలిసి పనిచేయనున్నారని తెలుస్తోంది. కానీ ఖైదీ తర్వాత, లోకేశ్ కనగరాజ్.. మాస్టర్ సినిమా కోసం అనిరుధ్ తో కలిసి పని చేశారు. అప్పట్నుంచి తాజాగా విడుదలైన 'కూలీ' వరకు అతనినే తన అన్ని ప్రాజెక్టులకు కొనసాగించారు. కూలీ తర్వాత ఖైదీ 2 వెంటనే ప్రారంభం కావాల్సి ఉంది. కానీ సీక్వెల్, లోకేష్ కనగరాజ్ హీరోగా తొలి ప్రాజెక్ట్, అలాగే కమల్ హాసన్, రజనీకాంత్ తో పెద్ద మల్టీస్టారర్ చిత్రం కారణంగా ఈ సినిమా మళ్ళీ ఆలస్యం అయింది. ఇప్పుడు ఖైధీ 2 కి సంగీత దర్శకుడి ఎంపికతో మరో ట్విస్ట్ వచ్చింది. కొన్ని రోజుల క్రితం, సామ్ సిఎస్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. లోకేశ్ తాను మాత్రమే ఖైదీ 2 కి సంగీతం అందించాలని అన్నాడని చెప్పాడు. అయితే లోకేశ్ ఇటీవల ఓ సందర్భంలో అనిరుధ్ లేకుండా తాను సినిమా తీయబోనని చెప్పారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**